కర్నూలు | నంద్యాల
వార్త
7 జూన్, 2023 బుధవారం పేజీలు 4

# ఇళ్ళ నిర్మాణాల్లో లక్ష్యాలను సాధించండి

**: టెలి కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, జూన్ 6, ప్రభాతవార్త :** ఇళ్ళ నిర్మాణాల్లో భాగంగా మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలని టెలి కాన్ఫరెన్స్లో మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్ లతో ఇళ్ళ నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పనుల అమలు పై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే బిబిఎల్ నుండి బిఎల్ స్థాయికి, బిఎల్ స్థాయి నుండి కంప్లీషన్ స్థాయికి జీరో పురోగతి ఉండకూడదు అని పలుమార్లు చెప్పినప్పటికీ కూడా కొన్ని మండలాలు అదే తీరును పాటిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జూన్ 15వ తేది నాటికి బిబిఎల్ స్థాయిలో ఉన్న ఇళ్ళ నిర్మాణాలు బిఎల్ స్థాయికి తీసుకొని రావాలని అందుకు అనుగుణంగా లక్ష్యాలు ఇచ్చినప్పటికీ కూడా జీరో పురోగతి సాధించడం ఏంటని ఎమ్మిగనూరు, కోడుమూరు, నందవరం, ఆలూరు, ఎమ్మిగనూరు అర్బన్, కల్లూరు, ఆదోని రూరల్, గూడూరు రూరల్, చిప్పగిరి, హాలహర్వి, ఆదోని అర్బన్ హౌసింగ్ ఏఈ, ఎంపిడిఓల మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని రేపటి నుండి మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాన్ని చేరేలా చూసుకోవాలని లేకపోతే చర్యలు తప్పవన్నారు. గత పది రోజుల కింద ఆప్షన్ 3 కి సంబంధించిన కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించి వారికి లక్ష్యాలు ఇచ్చిన కూడా పురోగతి సంతృప్తికరంగా లేదని, వారితో కూడా టెలికాన్ఫరెన్స్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పిడి ని ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించి పర్సంటేజ్ ఆఫ్ ఎస్టిమేషన్ జనరేషన్ లో వెనుకబడిన మండలాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. టెలికాన్ఫరెన్స్లో హౌసింగ్ పిడి, డ్వామా పిడి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్లలో డీయస్పీ, ఆర్డీఓ పర్యటన...

**మిడుతూరు, జూన్06, ప్రభాతవార్త ;** మండలంలోని వీపనగండ్ల గ్రామంలో మంగళవారం సాయంత్రం ఎస్సీ కాలనీలో ఆత్మకూరు డీయస్పీ శ్రీనివాసరావు, ఆర్డీఓ దాసు పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో దారి విషయంలో గత కొంతకాలంగా రెండు ఎస్సీ సామాజికవర్గాల మధ్య సమస్య నెలకొంది. దీంతో తరచుగా ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనగా, ఇటీవల ఇరువర్గాలకు చెందిన దాదాపు 68 మందిపై బైండోవర్ కేసును ఎస్ఐ మారుతిశంకర్ నమోదు చేశారు. అందులో భాగంగా సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం చేయాలని ఉద్దేశ్యంతో డీయస్పీ, ఆర్డీఓలు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఇరువర్గాలకు చెందిన 10 మంది పెద్దమనుషులు ఆత్మకూరులోని తమ కార్యాలయాలకు వచ్చి సమస్య పరిష్కార మార్గంపై చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకోవాలని అధికారులు ఇరువర్గాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సుధాకర్‌రెడ్డి, బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ ఓబులేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు దండు వీరయ్య, మాలమహానాడు నాయకుడు డాక్టర్ రాజు, దినేష్, అచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అందని భరోసా నిధులు..!

- కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు
- ఆన్‌లైన్‌లో ప్రాసెస్‌తో .. కాలయాపన చేస్తున్న ప్రభుత్వం
- ప్రచారం కోసమే .. బటన్ నొక్కుతున్నారు...



**కోడుమూరు,ప్రభాతవార్త :**

**రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు వారం రోజులు అయినా రైతుల ఖతాలో జమకావడంతో రైతులంతా తీవ్ర విష్మయం చెందుతున్నారు. వీటి గురించి స్థానిక వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకుపోయిన రైతులకు అక్కడి అధికారులు ఇదిగో అదిగో అంటూ వారికి సర్దిచెప్పతూ దాటవేయడం గమనార్హం. రాష్ట ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల అమలును ప్రజలకు అందించేందుకు ఎంతో ఆర్భాటాలు చేసుకోవడం తప్ప లబ్దిదారులకు నిర్ణిత సమయానికి అందించక పోవడంపై సర్వత్రా విమర్శలకు తావిస్తోందని తెలుస్తోంది.**




ఈ నెల 1వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ పత్తికొండలో రైతు భరోసా నిధులపై బటన్ నొక్కి వారం రోజులు అయినా ఇంత వరకు రైతులకు భరోసా నిధులు అందక పోవడంతో కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. రైతుల పంటల సాగు కోసం ఇచ్చే రైతు భరోసా నిధులపై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా బటన్ నొక్కే కార్యక్రమాలు చేసుకుంటుందని రైతులు విమర్శిస్తున్నారు. వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి ఎంతో ఆర్భాటంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వాటి ద్వారా ప్రజా ఆకర్షణ చేసుకుంటూ ఆ పార్టీ మనుగడను కాపాడుకునే ప్రయత్నాలు చేసుకుంటుంది కానీ రైతుల ఇబ్బందులను గుర్తించలేక

• వివరాలు 2లో

## నేడు పరీక్ష.. నిన్న ఆత్మహత్య..!

**- పరీక్ష ఒత్తిడితో ప్రాణాలు వదిలిన విద్యార్థిని**

**మద్దికెర, జూన్ 6, ప్రభాతవార్త** మండల పరిధిలోని పెరవలి గ్రామానికి చెందిన గడ్డం రంగస్వామి ద్వితీయ పుత్రిక గడ్డం హేమావతి(15)అనే విద్యార్థిని పరీక్ష ఒత్తిడితో మంగళవారం నాడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ మహమ్మద్ రిజ్వాన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పదో తరగతిలో సైన్స్ సబ్జెక్ట్ ఫెయిల్ అయి ఉంది అయితే బుధవారం నాడు పదవ తరగతి సప్లిమెంటరీ సైన్స్ పరీక్ష ఉండడంతో పరీక్ష బాగా రాస్తానో..లేదో..అని సబ్జెక్టుపై భయం కలిగి ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో అయిదుగురు ధుర్మరణం

**- 13 మందికి తీవ్రగాయాలు - ఇద్దరి పరిస్థితి విషమం**





**నంద్యాల, జూన్ 6, ప్రభాతవార్త :** కర్ణాటకలోని గుల్బర్గా దర్గాకు దైవదర్శనంకు వెలుతూ రాయచూరు దగ్గర ఆగిఉన్న లారీని ఢీకొట్టడంతో నంద్యాల జిల్లా బండిఆత్మకూరు-వెలుగోడు మండలాలకు చెందిన బంధువులు 5మంది అక్కడిక్కడే మృతిచెందారు. 13మందికి తీవ్రగాయాలయ్యాయి. వివరాల మేరకు నంద్యాల జిల్లా వెలుగోడు, బండిఆత్మకూరు మండలాలకు చెందిన బంధువర్గం 18మంది దైవదర్శనం కోసం తుఫాను వాహనంలో వెళ్లారు. తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం సంభవించింది. ఇక కొన్ని గంటల్లోనే దైవదర్శనం చేసుకోవాల్సిన వ్యక్తులు మృత్యుఒడిలోకి చేరడం విశేషం. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా యాదగిరి సమీపాన ఢీకొట్టింది. దీంతో అక్కడిక్కడే 5గురు చనిపోగా 13మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని అక్కడిక్కడే గుల్బరా ఆసుపత్రికి మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. మృతిచెందిన మునీర్(40) నయామత్ (40) రమీజాబేగం (50) ముద్దత్ షీర్ (12) సుమ్మి(13) గా గుర్తించారు. ఈఘటనపై శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి విషయం తెలుసుకుని దిగ్భాంత్రికి గురయ్యారు. ప్రమాద వివరాలు తెలుసుకుని కలతచెంది మృతదేహాలను స్వస్థలాలకు తరలించేందుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని వెలుగోడు వైకాపా నాయకులకు ఫోను దా ్వరా సమాచారం అందించారు. వెలుగోడుకు చెందిన వైకాపా నాయకులు, అడ్వకేట్‌ను సంఘటన జరిగిన స్థలానికి పంపించడం జరిగిందని ఆయా గ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# రైతుల పక్షపాతి.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

**- రైతుల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం**



**బనగానపల్లె, జూన్6, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతుల ఆర్థికాభివృద్ధే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని బనగానపల్లె ఎ మ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పాదుపు భవనంలో వైఎస్సార్ యంత్రసేవ పథకం, వైఎస్సార్ రైతుభరోసా, పంట నష్టపరిహారం, చెక్కుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల పాలనలో పాదయాత్రలో ఇచ్చిన హామీలు 99శాతం నెరవేర్చారని అలాగే కోవిడ్ సమయంలో ఆర్థిక సంక్షోభంలో కూడా ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వారు పేర్కొన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవ వల్లనే ఇండియాలోనే నేషనల్ హైవేలు ఎక్కువగా ఆంధ్రాకే రావడం జరిగిందని తెలిపారు. చం ద్రబాబు నాయుడు ఇచ్చిన 600హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని చంద్రబాబు నాయుడిని, టీడీపీని నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. మినీ మహానాడులో ఇచ్చిన అబద్దపు హామీలను కూడా ప్రజలు నమ్మే స్థితిలో లేరని వారన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గత మూడునాలుగు నెలల కిందట కోవెలకుంట్ల మండలంలో కురిసిన అకాల వర్షం, వడగండ్ల వానతో దెబ్బతిన్న మిరప పంట రైతులను ఆదుకోవాలని అసెంబ్లీలో సీఎం దృష్టికి తీసుకువెళ్లడంతో ఇన్‌ఫుట్ సబ్సిడీ మంజూరైందని వారు తెలిపారు. రైతులు వేసే పంటలకు ఈ క్రాఫ్ బుకింగ్‌ను రైతుభరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవడం ద్వారా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందుతుందని వారు తెలియజేశారు. వ్యవసాయ పనులు చేయాలన్నా ట్రాక్టర్లు రైతులకు చాలా అవసరమని ఐదు మంది రైతులు గ్రూపుగా ఏర్పడితే వారికి ఒక ట్రాక్టర్, వ్యవసాయ సామాగ్రిని అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే నియోజకవర్గస్థాయిలో వైఎస్సార్ యంత్రసేవా పథకం కింద 78 ఆర్బీకేలకు 58ట్రాక్టర్లను లాంఛనంగా జెండా ఊపి వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మైనర్ ఇరిగేషన్ చైర్మన్ గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి డాక్టర్ మోహన్‌రావు, కర్నూలు ఏడీఏ రాజశేఖర్, కోవెలకుంట్ల ఏడీఏ కృష్ణమోహన్‌రెడ్డి, బనగానపల్లె వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, ఆయా మండలాల వ్యవసాయాధికారులు, ఐదు మండలాల వ్యవసాయ సహాయకులు, నియోజకవర్గ స్థాయి ఐదు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులుబండి బ్రహ్మానందరెడ్డి, కోడూరు రామచంద్రారెడ్డి, పసుపల జనార్ధన్‌రెడ్డి, అల్లె సురేష్‌రెడ్డి, నందివర్గం చంద్రశేఖర్‌రెడ్డి, టంగుటూరు గాలి హనుమంతరెడ్డి, లింగాల పెద్దశివారెడ్డి, వంగల సురేష్ కుమార్‌రెడ్డి, తోట బుచ్చిరెడ్డి, కొత్తపేట కె.వి.సుబ్బారెడ్డి, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, తమ్మడపల్లె వెంకట్రామిరెడ్డి, కాపులపల్లె రామ కృష్ణారెడ్డి, మెటికెల నారాయణ, రామతీర్థం సర్పంచ్ సురేష్, రామకృష్ణాపురం కొట్టె రవి, గోవిందిన్నె బండికారి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

**- ఈకేవైసీ ఇంకా 1800 మంది పూర్తి చేయలేదు**

**నంద్యాల విద్య, జూన్ 6, ప్రభాతవార్త :** విశ్రాంత ఉద్యోగులు, ఫ్యామిలీ పెన్షనర్లు ఆరోగ్యరీత్యా సకాలంలో ట్రెజరీ కార్యాలయం రాలేని పరిస్థితిలో ఉన్నవారికి గతంలో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వని వారందరికి తగిన న్యాయం చేసి పెన్షనర్లను ఆదుకోవాలని విశ్రాంత ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు శివనాగిరెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి సిహెచ్ శ్రీనివాసులును కోరారు. మంగళవారం నంద్యాల ట్రెజరీ అధికారి శ్రీనివాసులుతో విశ్రాంత పెన్షనర్లు జయప్రకాష్, యేసయ్య, కొండయ్య, సుబ్బారెడ్డి, రహంతుల్లా షరీఫ్, ఎంఆర్ బేగ్‌లు కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ట్రెజరీ పరిధిలో సుమారుగా ఇంకా 1800 మంది ఈకెవైసీ చేయించుకోలేని వారు ఉన్నారని సకాలంలో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వని ఫ్యామిలీ పెన్షనర్లు విశ్రాంత ఉద్యోగులు అడ్రస్‌లు కనుగొని వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అసిస్ట ్ంటు ట్రెజరీ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఫ్యామిలీ పెన్షనర్లు విదేశాల్లో ఉన్నవారు, ఫోన్ నంబర్లు లేనివారిని గుర్తించి సహకరించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు ఇన్‌కం టాక్స్ ఈఫైలింగ్ చేయడానికి ఫారం-16 అవసరం అవుతుందని ట్రెజరీ కార్యాలయాల్లో ఒక్క నిమిషంలో ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఇంకా లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వనివారు ఏవరైనా ఉంటే మాన్యువల్‌గా యాన్యువల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని వెంటనే వారికి పెన్షన్ పడివిధంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈకెవైసీ చేయించుకోవడానికి అధార్ సెంటర్‌లలో కానీ, సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో మీ అధార్ నంబరుకు సెల్‌ఫోన్ నంబరు లింక్ అయి ఉండాలని అలాంటప్పుడు ఈకెవైసీ సాధ్యమవుతుందన్నారు. సబ్ ట్రెజరీ పరిధిలో ఉన్నటువంటి పెన్షనర్ల కారా ్యలయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తునా ్నమని ఏవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.



# ఉపాధి హామీ పనుల శాతాన్ని పెంచండి

**పనుల పురోగతిని ఆన్లైన్‌లో నమోదు చేయండి : జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**

**కర్నూలు, జూన్ 6, ప్రభాతవార్త :** ఉపాధి హామి పనుల శాతాన్ని పెంచే దిశగా పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఏపిడిలను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డ్వామా, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో 60 శాతం నమోదు చేసిన కల్లూరు, దేవనకొండ, చిప్పగిరి, కర్నూలు, కోడుమూరు మండలాలలో ఆలసత్వం వహించకుండా పురోగతి సాధించాలన్నారు. యావరేజ్ వేజ్ రేట్ కు సంబంధించి అస్పరి మండలం తక్కువ శాతం పురోగతి సాధించారని ఇంకా మెరుగైన వేజ్ రేట్ వచ్చేలా కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చే వారికి సరైన సమయంలో చెల్లింపులు చేయాలన్నారు. ఎన్ఎంఎంఎస్ యాప్ లో హాజరు శాతం కల్లూరు, వెల్దుర్తి, హోలగుంద మండలాలు తక్కువ శాతం నమోదు చేశారని అలా కాకుండా పూర్తి స్థాయిలో హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలుపగా ఏపిడిలు వివరణ ఇస్తూ పలు గ్రామాల్లో సాంకేతిక సమస్యల వల్ల హాజరు శాతం తక్కువగా నమోదు అవుతుందని తెలుపగా, నెట్ వర్క్ కారణాలు చెప్పకుండా హాజరు శాతం నమోదు చేయాలని ఏపిడిలను కలెక్టర్ ఆదేశించారు. ఆధార్ ఆథెంటికేషన్ కు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని మీసేవలో కానీ, పోస్టుఆఫీస్ నందు చేయించాలని ఏపిడిలకు కలెక్టర్ సూచించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబంధించిన భూములను గుర్తించి అందుకు తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని డ్వామా పిడి ని కలెక్టర్ ఆదేశించారు.



మినీ గోకులం పనులను సంబంధించి పెండింగ్ ఉన్న చెల్లింపులు పూర్తిచేయాలన్నారు. సమావేశంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, డిపిఓ నాగరాజు నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిఈలు, ఏపిడిలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు దుకాణాల్లో చోరీ..!

- నాలుగు దుకాణాల్లో రూ.3.10 లక్షలు నగదు చోరీ....
- మోటార్ సైకిల్ మెకానిక్ దుకాణంలో రూ.15 వేలు విలువ చేసే పానర్ల కిట్ అపహరణ

**ఆదోనిటౌన్, జూన్06, ప్రభాతవార్త :** పట్టణశివారులోని మాధవరం రోడ్డు సిరుగుప్ప చెక్‌పోస్టు సమీపంలో ప్రధాన రోడ్డులో ఉన్న నాలుగు దుకాణాల్లో సోమవారం రాత్రి చోరీ జరిగిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. మొత్తం నాలుగు దుకాణాల్లో రూ.3.10 లక్షలు నగదు దోచుకెళ్లడమేగాకుండా ఒక మెకానిక్ దుకాణంలో పానర్ల కిట్‌ను అపహరించారు. బాధితులు ఆదోని వన్‌టౌన్ పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిరుగుప్ప చెక్‌పోస్టు సమీపంలోని ప్రధాన రోడ్డులో ఉన్న ఇమ్రాన్ ఐరన్‌మార్ట్ రేకుల దుకాణంలో దుకాణానికి సైడ్ భాగంలో రేకును తెరిచి టేబుల్‌కు ఉన్న డ్రాను పగలగొట్టి అందులోని రూ.3 లక్షలు నగదును దోచుకెళ్లారని యజమాని ఇమ్రాన్ తెలిపారు. ఏ రోజున దుకాణంలో డబ్బు పెట్టేవాళ్లం కాదని, అయితే మంగళవారం ఐరన్‌లోడు వస్తుందని డబ్బులు పెట్టామని చెప్పారు. అదే రోడ్డులో మోటార్ సైకిల్ షెడ్‌లో వెనకభాగాన రేకును వంచి షెడ్‌లో దూరి బీరువాలో ఉన్న పానర్ కిట్‌ను దొంగలించారు. మెకానిక్ షెడ్‌లో ఏమీ దొరకలేదని, రూ.15 వేలు విలువ చేసే కిట్‌ను దొంగలించారని యజమాని హుసేన్‌వలీ తెలిపారు. పక్కనే ఉన్న మహాలక్ష్మి ఆటోమొబైల్స్ రేకుల దుకాణంలో వెనకభాగాన రేకును వంచి దుకాణంలో దూరి టేబుల్‌కు ఉన్న డ్రాలో రూ.3500 నగదును ఎత్తుకెళ్లినట్లు యజమాని రవి తెలిపారు. మాధవరం రోడ్డు ఆర్టీఓ కార్యాలయం సమీపంలో పటేల్ ఐరన్‌మార్ట్ దుకాణంలో గేటు ఎగిరి దుకాణంలో ఉన్న టేబుల్ డ్రాను పగలగొట్టి రూ.6 వేలు నగదును దొంగలించారని యజమాని పటేల్ తెలిపారు. ఈ దుకాణంలో ఇలాంటి దొంగతనం రెండోదని చెప్పారు. గతంలో ఎలాంటి నగదు చోరీ జరగలేదన్నారు. అలాగే గత మూడు నెలల క్రితం సిరుగుప్ప చెక్‌పోస్టు సమీపంలో మగ్దుమ్ అనే వ్యక్తి అప్పు చేసి వాటర్ సర్వీసింగ్ దుకాణాన్ని పెట్టుకున్నాడన్నారు. రేకును వంచి దుకాణంలో దూరి పంపు మోటార్ ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. పలుమార్లు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, ఆ వ్యక్తి అప్పు చేసి దుకాణం కొత్తగా పెట్టుకున్నాడని, దొంగతనం జరగడంతో మగ్దుమ్ అనే వ్యక్తి మరింతగా కుంగిపోయాడన్నారు. ఇప్పటికైనా ఇమ్రాన్ ఐరన్‌మార్ట్ దుకాణంలో సీసీ కెమెరాల్లో దొంగ కనిపిస్తున్నాడని, పోలీసులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

# వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండ వ్యాపారాలు చేసుకోవాలి

- ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో దొంగల బెడద లేకుండ చూస్తాం
- వ్యాపారులు స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకోవాలి : తాలుక ట్రాఫిక్ సిఐ

**కర్నూలు రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :** వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద వ్యాపారులు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండ తమ వ్యాపారాలు చేసుకోవాలని కర్నూలు తాలుక సిఐ రామలింగయ్య అన్నారు. మంగళవారం తాలుక సిఐ రామలింగయ్య ఆధ్వర్యంలో ఎస్ఐలు రామయ్య, బాల నంసింహులు, సమీర్ భాష, ఎర్రన్నలు కర్నూలు టు గుంటూరు రహదారిపై ట్రాఫిక్ జాం అవుటకు గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఎల్లమ్మ ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు, దేవాదాయ శాఖ సిబ్బందిని అమ్మవారి ఆలయ రద్దీ ఎప్పుడు ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు తాలుక సిఐ రామలింగయ్య మాట్లాడుతూ ట్రాఫిక్ జామ్ వలన అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు, ప్రయాణికులు, సరుకులు ఎగుమతి, దిగుమతి చేసే వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ గా అంబులెన్స్‌లో వెళ్లే రోగులు, గర్భిణులు, ప్రమాదాలకు గురైన వారికి వెంటనే వైద్యం అందితే వారు సురక్షితంగా ఉంటారని లేదంటే ఈ ట్రాఫిక్ జామ్ వలన వారు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కావున వ్యాపారులు ప్రధాన రహదారిపై టెంకాయలు అమ్ముకూడదన్నారు. అలాగే బండ్ల మీద చిన్న చిన్న వస్తువులు అమ్మే వ్యాపారస్తులు, బిక్షాటన చేసే వారు, ఆలయానికి వెళ్లే దారిలో అడ్డంగా వ్యాపారాలు, బిక్షాటన చేయడంతో భక్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చిన్న చిన్న వ్యాపారస్తులందరికి స్టాల్స్‌ను కేటాయించి ఆ స్టాల్స్‌లోనే వారు వ్యాపారం చేసుకునే విధంగా చేస్తామన్నారు. ఎవరైనా స్టాల్స్‌ను కాదని రోడ్డుమీదకి వచ్చి వ్యాపారాలు చేసుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. చిన్న వ్యాపారస్తులను నష్టపరచడం మా పని కాదని కేవలం ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం లేకుండ చూడడమే మా పని అని వ్యాపారులందరు తమకు సహకరించాలన్నారు. అలాగే అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులు ట్రాఫిక్ సమస్యలు ఇరుకైన దారి గుండా దర్శనానికి వచ్చే సమస్యలు లేకుండ అమ్మవారి దర్శనం ఎంతో ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సూదిరెడ్డి పల్లె స్టేజి దగ్గర, నందనపల్లె స్టేజి దగ్గర అమ్మవారి ఆలయ ప్రధాన ద్వారం వద్ద తమ సిబ్బందిని ప్రతి మంగళవారం, శుక్రవారం ట్రాఫిక్ విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ఆలయానికి దొంగల బెడద లేకుండ ఆలయ ప్రాంగణంలో సిబ్బందిని మంగళ, శుక్రవారాల్లో అందుబాటులో ఉంటారన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ఇలాగే పోలీస్ అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తే ప్రజలకు ఈ ట్రాఫిక్ ఇక్కట్లు తప్పించిన కలియుగ దేవుళ్ల అవుతారని భక్తులు, ప్రయాణికులు, వాహనదారులు అనుకుంటున్నారు.





# ఆత్మహత్య చేసుకున్న రైతుకుటుంబాలను ఆదుకుంటున్న జగనన్న ప్రభుత్వం : ఎమ్మెల్యే

**- రూ.7లక్షల రుపాయల చెక్కులు అందించిన ఎమ్మెల్యే శ్రీదేవి**

**వెల్దుర్తి, జూన్6, ప్రభాతవార్త**
ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను జగనన్న ప్రభుత్వం ఆదుకుంటుందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. పత్తికొండ నియోజకవర్గంలోని 5 కుటుంబాలకు మంగళవారం ఎమ్మెల్యే ఒక్కొక్కరికి రూ.7లక్షల రుపాయల చెక్కులను ఆయా గ్రామాల నాయకులతో కలిసి అందించారు.వెల్దుర్తి మండలం చెరుకులపాడు గ్రామానికి చెందిన నేసే బాలస్వామి కుటుంబసభ్యులకు,ఎస్.బోయినపల్లిలో ఆత్మహత్య చేసుకున్న రైతు వడ్డె రవి భార్య వడ్డె ఎల్లమ్మకు ఆ గ్రామ వైకాపా యువనాయకులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డితో కలిసి పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి రూ.7లక్షల రుపాయల చెక్కును అందించారు.అదేవిధంగా పత్తికొండ మండలం దేవనబండ గ్రామానికి చెందిన శేషిరెడ్డి,తుగ్గలి



మండలం బొందిమడుగుల గ్రామానికి చెందిన వడ్డెఆంజనేయులు,క్రిష్ణగిరి మండల కేంద్రంలోని పురుషోత్తం రెడ్డి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు చిన్న కష్టం వచ్చిన వైకాపా ప్రభుత్వం చూస్తు ఊరుకోదని వారిని తప్పకుండా ఆదుకుంటుందన్నారు.రైతులు అధైర్యపడకండని క్షణికావేశానికి లోనై ప్రాణాలు పోగొట్టుకోవద్దని కోరారు.కుటుంబసభ్యులకు దూరమై వారిని అనాధలను చేయవద్దన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు,వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందని భరోసా నిధులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పోతుందన్నారు. ఆ పథకాలు మంజూరు అయిన సమాచారం లబ్దిదారులకు ఆన్‌లైన్‌లో అండర్ ప్రాసెస్ చూపిస్తూ రైతులను కాలయాపన చేసుకుంటుందని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ఈ పథకం కింద అధికారులు 8956 మందికి భరోసా నిధులు అందించేందుకు నివేదికలు తయారు చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది కంటే ఈ ఏడాది మరి కొంత మంది రైతులు అర్హులైన వారు ఉన్నప్పటికీ వారికి భరోసా నిధుల మంజూరు జాబితాలో రైతుల పేర్లు లేక పోవడంతో ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో సకాలంలో పోషకాహారాన్ని అందించండి

**- ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారి నిర్మల**

**ఆళ్లగడ్డ, జూన్ 6, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలని నంద్యాల జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని నిర్మలా అన్నారు అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తల్లిబిడ్డల ఆర్యోగం మరియు పోషణ సంబంధించి అంగన్‌వాడీ కేంద్రాల్లో అనేక శిశు సంరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆమె



తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని వారు సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపరిచేందుకు వచ్చినట్లు తెలిపారు. ఈప్రాజెక్టు పరిధిలో మొత్తం 240 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. తల్లి,చిన్నారులు, గర్భవతులు, బాలింతల అధార్‌కార్డును రిజిష్టర్‌లో నమోదుచేయాలని తెలిపారు. వారికి అందాల్సిన పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలన్నారు. జూన్ 1 నుంచి టీఎస్‌ఆర్ పంపిణి చేయాలని కార్యకర్తలకు తెలిపారు. ఫ్రీ స్కూల్స్ స్ట్రేంత్‌పెంచాలని, అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఐదు సంవత్సరాలు దాటిన చిన్నారులందరిని అంగన్‌వాడీకేంద్రాల్లో చేర్పించాలన్నారు. కిశోర బాలికలు ఉన్నట్లుయితే వెంటనే తనకు తెలియజేయలన్నారు. సాంఘీక దురాచారాలు జరగకుండా చూడలన్నారు. కిశోర బాలికలకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి తేజశ్వరీ, సూపర్‌వైజర్ల పార్వతీ, అనురాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఏఎస్ఐ మృతి

**మద్దికెర,జూన్ 6,ప్రభాతవార్త :** మద్దికెర మండల పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్నటువంటి షాజహాన్ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందినట్లు మద్దికెర పోలీస్ సిబ్బంది తెలిపారు. ఏఎస్ఐ ఆత్మకి శాంతి చేకూరాలని ఎస్ఐ మహమ్మద్ రిజ్వాన్,సిబ్బంది ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రూ.50లక్షలు రైలు ప్రమాద బాధితులకు చెల్లించాలి

**నంద్యాల టెక్కె, జూన్ 6, ప్రభాతవార్త :** ఒరిస్సాలో జరిగిన రైలు ప్రమాదంలో సుమారుగా 275మందికి పైగా మృతిచెందారని అందులో ఏపీలో సుమారుగా 45మంది మృతిచెందినట్లు వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో వీరందరికి ఒక్కొక్కరికి రూ.50లక్షల నష్టపరిహారం చెల్లించాలని నంద్యాల సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్ ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో మృతిచెందిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రైలు ప్రమాదానికి బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు నాగరాముడు, ధనుంజయుడు, సుబ్బరాయుడు, అజాంబేగ్, మౌలాలి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, బి.శ్రీనివాసలు, ఎర్రిస్వామి, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరి మిస్సింగ్

**మద్దికెర,జూన్ 6,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హంప గ్రామానికి చెందిన గొర్రెల కాపరి రాజు మంగళవారం గొర్రెల పిల్లలకు కాపు లాగా ఉండి అకస్మాత్తుగా కనుమరుగయ్యాడని కుటుంబ సభ్యులు తెలిపారు. రోజంతా వివిధ గ్రామాల బంధువులు,స్నేహితుల దగ్గర ఎక్కడా లేకపోవడంతో విలేకర్లను సంప్రదించారు. ఎక్కడైనా ఈ అబ్బాయి కనబడితే సమాచారం అందివ్వాలని వారి కుటుంబ సభ్యులు కోరారు.

## ముఖ్యమంత్రి గారు మా సమస్యలు పరిష్కరించండి

**- ఉద్యమాలే శరణ్యమా... ఫ్యాప్టో డిమాండ్**

**నంద్యాల టెక్కె, జూన్ 6, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యలపరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమని ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఫ్యాప్టో రాష్ట్ర కో చైర్మెన్ కాకి ప్రకాశరావుపేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మొదటి దశ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా జేసీ టి.నిశాంతికి జిల్లా ఛైర్మెన్ మాధవస్వామి, సెక్రటరీ జనరల్ మేకల సుబ్బన్నలు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అనేక సార్లు ప్రభుత్వానికి తెలిపినప్పటికి పరిష్కారం కావడం లేదని దీంతో ఉపాధ్యాయులందరూ ఐక్యమై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను అగౌరవ పరిచే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. సీపీఎస్ రద్దు చేయాలని ప్రాథమిక విద్యను నాశనం చేసే జీఓ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. సమావేశంలో జిల్లా ఫ్యాప్టో నాయకులు శివయ్య, అజాంబేగ్, రామచంద్రారెడ్డి, జవాన్, కిశోర్,మౌలాలి, గోపాలకృష్ణ, లక్ష్మణ్ నాయక్, రాజా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఎంపిడిఓగా శివమల్లేశ్వరప్ప



**వెల్దుర్తి, జూన్6, ప్రభాతవార్త :** వెల్దుర్తి ఎంపిడిఓగా శివమల్లేశ్వరప్ప మంగళవారం పదవీబాధ్యతలు చేపట్టారు.వెల్దుర్తి ఎఫ్ఏసి ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు పదోన్నతిపై గడివేములకు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో గడివేముల ఎఫ్ఏసి ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న శివమల్లేశ్వరప్పను వెల్దుర్తికి బదిలీ అయ్యారు. పదవీబాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓను మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు.

## గ్రంథాలయం వచ్చి విజ్ఞానాన్నిపెంపొందించుకోవాలి

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిడ్యాల, జూన్ 6, ప్రభాతవార్త :** విద్యార్థులు గ్రంథాలయం వచ్చి విజ్ఞానానిన పెంపొందించుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అన్నారు.మంగళవారం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయం వచ్చి నీతికథల పుస్తకాలు, సామాజికవేత్తల జీవితవిశేషాలు గల పుస్తకాలు చదివితమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు అదివారం ప్రోత్సహక బహుమతులను అందజేయడం జరుగుతుందనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ తెలిపారు.

## ఏఓల బదిలీలు రాజకీయమా..?

**-జిల్లాలో ముగ్గురు త్రీముఖంగా మార్పు**

**నంద్యాల, జూన్ 6, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ గత మూడు రోజుల క్రితం నంద్యాల బాలాజీ కాంప్లెక్స్‌లోని ఎరువులు, విత్తనాల దుకాణాలపై దాడులు చేశారు. ఒక దుకాణంలోకి వెళ్లగానే ఆ ప్రాంతంలో ఉన్న అన్ని దుకాణాదారుల యజమానులు షాపులు బంద్‌చేసి తాళాలు వేసుకొని వెళ్లారు. ఈపరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టరు షాపు యజమానులకు ఫోన్లు చేసి షాపులు తెరిపించాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. దీంతో ఫోన్లుచేసిన తెరవకపోవడం విశేషం. గత ఏడాది జిల్లాలో నకిలీ విత్తనాలతో రైతులు అర్థికంగా చితికిపోయారని అనేక ఫిర్యాదులు అందాయి. దీంతో ఖరీఫ్‌కు ముందే ఎరువులు, విత్తనాల దుకాణాలపై విస్తృతంగా దాడులు చేయాలని కలెక్టరు అదేశించారు. మాముళ్ళ మత్తులో వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారని కలెక్టరుకు ఫిర్యాదులు అందాయి.దీంతో నంద్యాల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న స్వప్నికరెడ్డిని





అఘమేఘాలపై అవుకుకు బదిలీ చేశారు. అవుకులో ఉన్న ప్రసాదరావును నంద్యాల ఏఓగా బదిలీచేశారు. దీంతో వ్యక్తిగతంగా నంద్యాల ఏఓ సెలవులో వెళ్లినట్లు అధికారులు తెలిపారు. దీంతో రాజకీయం ప్రవేశించింది. అధికారులు పరిస్థితి కరువమంటే కప్పకు కోపం, విడువమంటే పాముకు కోపం అన్నరీతిలో వ్యవసాయశాఖ పరిస్థితి ఉంది. ఎట్టకేలకు మాట నెగ్గించుకున్న జిల్లా ఉన్నతాధికారి పంతం నిలబెట్టుకున్న అధికారపార్టీ ముఖ్య నేతలు వ్యవసాయశాఖ ఏఓ బదిలీల్లో కీలకమలుపు చోటుచేసుకుంది. ఆ మరసటి రోజు వ్యవసాయశాఖ కమిషనరు ఇచ్చిన ఉత్తర్వులు మార్పుచేస్తు నంద్యాల ఏఓగా ప్రసాదరావు, అవుకు ఏఓ స్వప్నికరెడ్డిని గోస్పాడు ఏఓగా గోస్పాడు ఏఓ అబ్దుల్ హాక్‌ను అవుకు ఏఓగా బదిలీ చేశారు. దీనిపై నంద్యాల వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరు రాజశేఖర్‌ను ప్రభాతవార్త వివరణ అడగ్గా ఇది సాధారణ బదిలీల్లో భాగంగానే జరిగాయని ఇందులో ఎలాంటి రాజకీయ ఒత్తిడిలు లేవని మే 31 తేది నాటి ఉత్తర్వులతోనే అదేశాలు అందాయని వివరించారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం

**మిడుతూరు, జూన్06, ప్రభాతవార్త ;** ప్రతిఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు డా.టి.శాలిసాహెబ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా మిడుతూరు గ్రామంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత ప్రారంభించారు. విద్యార్థులు, అధ్యాపకులు మిడుతూరు గ్రామానికి ర్యాలీగా వెళ్లారు. గ్రామ వీధుల్లో కూడళ్లలో తిరుగుతూ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

## పెద్దమర్రివీడు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి డాక్టరేట్

**కర్నూలు విద్య, జూన్ 6, ప్రభాతవార్త :** పెద్దమర్రివీడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై ధనరాజుకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల యొక్క బోధన సామర్థ్యం బోధన అసక్తి, మరియు ఉపాధ్యాయుల సమర్థత అనే అంశంపై డాక్టర్ సి గ్రేస్ ఇందిరా రీసర్స్ సూపర్‌వైజర్, అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్జీసి పర్యవేక్షణలో పరిశోధన (పిహెచ్‌డి)పూర్తిచేసినందుకు గాను ఆచార్య నాగార్జున యూనివర్శిటి డాక్టరేట్ ప్రధానం చేసింది. గోనెగండ్ల మండల గాజులదిన్నె గ్రామానికిచెందిన సుకన్య,పక్కీరప్ప దంపతులకు పేద కుటుంబంలో ఈయన జన్మించారు. కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాల గురుకుల్లాలో ప్రాథమిక విద్య, ఉన్నత విద్య పూర్తి చేశారు. పలు విశ్వవిద్యాలయాలోల ఇతను సుమారు ఐదు అంశాలో గ్రామీణ అభివృద్ధి ఇంగ్లీషు మనోవిజ్ఞానశాస్త్రం తత్వశాస్త్రం మరియు ఎడ్యుకేషన్‌లలో పోస్టుగ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. సుమారు ఐదు జాతీయస్థాయి 4 అంతర్జాతీయస్థాయి సెమినార్ పేపర్స్3 అంతర్జాతీయ స్థాయి పరిశోధన పత్రాలు సమర్పించారు.

## జాతీయస్థాయిలో రాణించిన పద్మవిద్యావికాస్ పాఠశాల విద్యార్థి

**- జాతీయస్థాయి ఓపెన్ బాక్సింగ్‌లో బంగారు పథకం సాధించిన వెల్దుర్తి విద్యార్థి హార్షవర్దన్..**

**వెల్దుర్తి, జూన్6, ప్రభాతవార్త :** జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలలో వెల్దుర్తి పద్మవిద్యావికాస్ పాఠశాల విద్యార్థి హార్షవర్దన్ రాణించి బంగారు పథకం అందుకున్నాడని ఆ పాఠశాల కరస్పాండెంట్ బడేసాహెబ్ తెలిపారు.ఈ సందర్బంగా మంగళవారం స్థానిక పాఠశాలలో అభినందనసభ ఏర్పాటుచేశారు.బడేసాహెబ్ మాట్లాడుతూ గత నెల 26 నుంచి 29వరకు ఢిల్లీలోని నెహ్రూ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి ఓపన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఢిల్లీపై తమ పాఠశాల విద్యార్థి ఉప్పరి హార్షవర్దన్ ప్రతిభ కనపరచి విజయం సాధించి బంగారు పథకం సాధించాడన్నారు.ఈ పథకంతో అతను వెల్దుర్తికి రావడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి,కర్నూలు జిల్లాకే పేరు తీసుకువచ్చాడన్నారు.ఆ విద్యార్థిని ప్రోత్సహించిన అతని తండ్రి ఉప్పరి రాజును,వ్యాయామ ఉపాధ్యాయుడిని కరస్పాండెంట్,అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.అంతర్జాతీయ,ఒలింపిక్‌స్థాయికి ఎదగాలని ఆ విద్యార్థిని ఆశీర్వదించారు.

## తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

**- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**

**- తులసిచెట్టు లాంటి మంచి మనిషి బీసీ రాజారెడ్డి - గుండు సుదర్శన్**

**బనగానపల్లెరూరల్, జూన్6, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గల ఆర్‌ఆర్ ఫంక్షన్‌హాల్ నందు మంగళవారం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ ఫలితాల్లో మండల ఫస్ట్,పాఠశాలస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థులకు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతోపాటు మెమెంటోలు అందజేసి శాలువ కప్పి



సత్కరించారు.విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించి తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు.కీ.శే.బీసీ గుర్రెడ్డి,బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని,విద్యార్థులకు తమ సొంత నిధులతో మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి బీసీ రాజారెడ్డితోపాటు విశిష్ఠ అతిథిగా మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణుడు,ప్రముఖ సినీ నటుడు గుండు సుదర్శన్ హాజరయ్యారు.ముందుగా అతిథులు కీ.శే.బీసీ గుర్రెడ్డి,బీసీ లక్ష్మమ్మ దంపతుల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించారు.తదనంతరం తమ సోదరుడైన దివంగత బీసీ బాలతిమ్మారెడ్డిని స్మరిస్తూ మూడు నిమిషాలపాటు అందరు మౌనం పాటించారు.అదే విధంగా ఆయనను బీసీ రాజారెడ్డి గుర్తు చేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.అనంతరం పదవ తరగతి ఫలితాల్లో మండలస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున నగదు,మెమెంటోను అందజేసి శాలువ కప్పి సత్కరించారు.అదే విధంగా నియోజకవర్గంలోని 53 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున నగదు ప్రోత్సాహకం,మెమెంటోను అందజేశారు.మొత్తం రూ.3,55,000నగదును తమ సొంత నిధులతో నగదును ప్రోత్సాహకంగా బీసీ రాజారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో చూడాలని కలలు కంటుంటారని వారి కలలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలదేనన్నారు.అదే విధంగా తమ పిల్లలు ఎన్ని తప్పులు చేసినా భరించేది వారి తల్లిదండ్రులేనని గుర్తు చేశారు.నేటి సమాజంలో ఎరవైనా సరే ఎదుటివారు మనకంటే గొప్పవాళ్లు కావాలని కోరుకోరని,ఒక్క తల్లిదండ్రులు మాత్రమే తమ పిల్లలు తమకంటే గొప్పవాళ్లు కావాలని కోరుకుంటారని తెలిపారు.కాని నేటి యువతలో చాలా వరకు పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులను విస్మరిస్తుండడం బాధాకరమన్నారు. పిల్లలకు చదువుతోపాటు సంస్కారం నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.విద్యార్థులు చదువుకునే సమయంలో మానసిక ఒత్తిడికి గురికాకుండా ఇష్టంతో చదవాలన్నారు.విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని అవసరమైన మేరకు మాత్రమే టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు.మార్కులు తక్కువ వచ్చాయని కొందరు ఆత్మహత్యలకు పాల్పడడం పెద్ద తప్పు అని,ఫెయిల్యూర్ అనేది సక్సెస్‌కు మెట్టులాంటిదని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు.అనంతరం మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణుడు గుండు సుదర్శన్ మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులే మంచి కోచ్‌లా వ్యవహరించాలన్నారు.ఆయా ఆటలకు సంబంధించి క్రీడాకారులకు కోచ్‌లు శిక్షణ ఇస్తుంటారని,అలాగే పిల్లలకు కూడా తల్లిదండ్రులు కోచ్‌లా ఉండి వారిని ప్రయోజకులను చేయాలన్నారు.క్రమశిక్షణ,మంచి నడవడిక,ఉన్నతమైన ఆలోచనలతో పిల్లలను పెంచాలన్నారు.అదే విధంగా బీసీ రాజారెడ్డి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.నేటి సమాజంలో ఎన్నో విషపు వృక్షాలు ఉన్నాయని,సాటి మనిషి మనిషిగా గౌరవించడంలేదని,ప్రత్యుపకారం లేనిదే ఉపకారం చేసేవారు కరువయ్యారన్నారు.కాని ఇక్కడ మాత్రం తులసిచెట్టు లాంటి మంచి మనిషి బీసీ రాజారెడ్డి అని,మనిషిని మనిషిలాగా ప్రేమించే గొప్ప గుణం బీసీ రాజారెడ్డికే సొంతమన్నారు.చాలా మంది ఉన్నదంతో సంతృప్తి పడకుండా లేనిదాని కోసం వెళ్లి జీవితాన్ని వృథా చేసుకుంటున్నారన్నారు.ఒక రైతు రాబోయే పంట దిగుబడిని ఊహించుకుని పొలంలో కష్టపడుతుంటాడని,తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో అలానే ఆలోచిస్తూ కష్టపడి చదివించి ఉన్నత విద్యావంతులను చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం ఐ.ఎన్.పక్కీరారెడ్డి,పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్,రిటైర్డ్ ఉపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి,గోకులదిన్నె మధుసూదన్‌రెడ్డి,నుసి విష్ణువర్ధన్‌రెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టిప్‌టాప్ కలాం,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,టీడీపీ పట్టణ అధ్యక్షుడు డి.ఖాసీంబాబు,మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి,విజయ్‌భాస్కర్‌రెడ్డి,గోపాల్,శ్రీను,విద్యార్థులు వారి తల్లిదండ్రులు,బీసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రామళ్లకోట యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు

**వెల్దుర్తి, జూన్6, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని రామళ్లకోటకు చెందిన మధుపై వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కిడ్నాప్ కేసు నమోదు అయ్యింది.కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు రామళ్లకోట గ్రామానికి చెందిన 14 సంవత్సరాల మైనర్‌బాలికను అదే గ్రామానికి చెందిన మధు నిన్నటి దినం అర్ధరాత్రి సమయంలో ఇంటి వద్ద కుటుంబసభ్యులతో నిద్రిస్తుండగా వచ్చి తన కుమార్తెను అరవనీయకుండా బలవంతంగా మోటర్‌బైక్‌పై తీసుకెళ్లాడు.అతను తీసుకెళ్లడం తన భార్య ,తన కుమారుడు ,తాను చూసినట్లు మైనర్‌బాలిక తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో తన కుమార్తె వెంట మధు తిరుగుతూ ప్రేమించమని వేధించేవాడని తెలియడంతో అతనిని ఇదివరకు మందలించామన్నారు.మైనర్‌బాలిక తండ్రి తమ బంధువులతో కలిసి కాల్వబుగ్గ,బెతేంచర్ల,వెల్దుర్తి వైపు వెతికిన తన కూతురు జాడ కనిపించకపోవడంతో వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.వీరి ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఆలయ నిర్మాణం కొరకు గుండం శేషిరెడ్డి సహకారం మరువలేనిది



**బనగానపల్లెరూరల్, జూన్6, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కొరకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి సహకారం మరువలేనిదని పలుకూరు గ్రామ వడ్డెర సంఘం సభ్యులు అన్నారు.అదే విధంగా శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కొరకు గుండం శేషిరెడ్డి సూచనల మేరకు మంగళవారం బేతంచెర్ల పట్టణానికి చెందిన గౌరు వెంకటరామిరెడ్డి అలియాస్ పొక్కిలింగు రామిరెడ్డి రూ.75వేలు విరాళాన్ని బేతంచెర్లకు చెందిన విజయుడు ద్వారా పలుకూరు గ్రామంలోని గుండం శేషిరెడ్డి స్వగృహం నందు వడ్డెపేట కాలనీవాసులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డెర సంఘం సభ్యులు మాట్లాడుతూ విరాళాన్ని అందజేసిన గౌరు వెంకటరామిరెడ్డి కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో గృహనిర్మాణ పనుల వేగవంతం చేయాలి

**గోనెగండ్ల జూన్ 6 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలని తహశీల్దార్ వేణుగోపాల్,ఎంపీడీవో నాగేష్,హౌసింగ్ ఏఈ లక్ష్మన్న కోరారు.మంగళవారం ఎంపీడీవో కార్యాలయం నందు పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పలు గ్రామాలలో జగనన్న కాలనీలో గృహనిర్మాణ పనులు వేగవంతంగా జరగడం లేదన్నారు.కావున ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు లబ్దిదారులతో మాట్లాడి గృహనిర్మాణ పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.బిల్లులు పెండింగ్ లేకుండా చూస్తామని,ఇసుక,సిమెంట్,స్టీల్ ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సకాలంలో పనులు పూర్తి చెయ్యండి



**కొత్తపల్లి, జూన్06, ప్రభాతవార్త :** సకాలంలో పనులు పూర్తిచేయ్యాలని ఎంపీడీవో మేరీ అన్నారు. ఆమె మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యలయంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ల తో సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ బీమా నమోదు వాలంటీర్ ల ద్వారా సమయానికి పూర్తి చేయాలన్నారు.ప్రతి లబ్దిదారునికి సంక్షేమ పథకాలు అందేలాచూడాలన్నారు పథకాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అక్నాలెజ్మెంట్ ,ఈ కేవైసి త్వరగా పూర్తి చేయాలన్నారు.ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరువెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ లు పాల్గోన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



**కొత్తపల్లి, జూన్06, ప్రభాతవార్త ;** నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కొత్తపల్లి ఏస్సై హుస్సెన్ భాషా అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని బావాపురం సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు.రోడ్డు భద్రత నియమాలు పాటించని 10మంది వాహనదారులకు 1350 రుపాయలు జరిమాన విధించినట్లు ఆయన తెలిపారు.పెండింగ్ లో ఉన్న ఈ చలనాలను వెంటనే చెల్లించాలని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వాహనదారులకు ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది పాల్గోన్నారు.

## 9 న రాష్టస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**కొత్తపల్లి జూన్06, ప్రభాతవార్త ;** మండలం లోని దుద్యాల గ్రామంలో బక్రీద్ పండుగా సందర్భంగా గద్దం మహబూబ్ బాష ఆధ్వర్యంలో రాష్టస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పోటీలలో గెలుపొందిన విజేతలకు దాతల ద్వారా నగదు బహుమతి మరియు ట్రోఫి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మొదటి బహుమతిగా20,000లు, ట్రోఫి ,రెండవ బహుమతిగా 10,000లు ,ట్రోఫి గెలుపోందిన విజేతలకు దాతల ద్వారా బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.పోటీల్లో పాల్గోనేవారు జూన్08 గురువారం సాయంత్రం 5 గంటల లోపు ఎంట్రీ ఫీజు 500లు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.వివరాలకు , 8106492810,9618127096 ఫోన్ నంబర్‌లను సంప్రదించవలసిందిగా వారు కోరారు.

## ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం

**మద్దికెర, జూన్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని ఏపి మోడల్ స్కూల్ నందు 6వ తరగతి ప్రవేశ పరీక్షకు హాల్‌టికెట్లు సర్వం సిద్ధమయ్యాయని ప్రిన్సిపల్ సవిత మంగళవారం తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఏపి మోడల్ స్కూల్ నందు ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు ఏపి మోడల్ స్కూల్ నందు నిర్వహించబడునని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలని అన్నారు.

## పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి



**మద్దికెర, జూన్ 6, ప్రభాతవార్త :** తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారులు నాగేష్, శ్రీలక్ష్మిలు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరిగే ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలను ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలోపు వయసున్న పిల్లలకు ఆరోగ్యం,అతిసారాపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి దాని నియంత్రణకు తోడ్పడాలన్నారు. ఇంటిలో ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఎలా తయారు చేసుకోవాలో డయేరియా ప్రమాద సూచికలు తెలపాలన్నారు. సాధారణ కాన్పులను ప్రోత్సహించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యక్షపోరాటం

పగిడ్యాల, జూన్ 6, ప్రభాతవార్త : నందికొట్కూరు నియోజకవర్గంలో అనేక దశాబ్దాల నుండి ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టుపార్టీప్రత్యేక్ష పోరాటానికి సిద్ధపడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి కె.రంగనాయుడు పిలుపు నిచ్చారు. పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో మంగళవారం మండల సమితి సమావేశము మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ కార్యదర్శి ఎన్.రంగనాయుడు,సహాయకార్యదర్శి బాబా ఫక్రుద్దిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురమామూరి ,శ్రీనివాసులు జిల్లా నాయకులు రమేష్‌బాబు, ప్రతాప్, ఎఐఎస్ఎఫ్‌జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి కె.రంగనాయుడు మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమైపోతున్నారని, ప్రజాసమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిదులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ వర్గ రాజకీయకుమ్ములాటలతో కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ




వర్గరాజకీయాలవల్ల ప్రజల సమస్యలు మూలన పడ్డాయనీ శ్రీశైలం నీటిముంపు బాధితులు జివో 98 అమలు కావాలనీ వందరోజులు దీక్షచేసినా అధికార యంత్రాంగం స్పందిచడంలో విఫలమైందన్నారు. కృష్ణాజలాలను రాష్ట్రానికి అందించడంలో త్యాగం చేసిన నందికొట్కూరు రైతాంగానికి ఒక్క ఎకరాకు కూడా నికరజలాలు అందేపరిస్థితి లేదన్నారు. సిపిఐ అనేక సంవత్సరాల నుండి ప్రజల పక్షాన పోరాడుతుందనీ, నీటిముంపు ప్రాంతంలో సర్వస్వంకోల్పోయినఈ ప్రాంత రైతాంగానికి కృష్ణాజలాలు అందించేంత వరకు పోరుబాట కొనసాగుతుందన్నారు. అధికారంలోకి వచ్చి వైకాపా ప్రభుత్వం నాలుగు సంవత్సరాలైనా అర్భాటాలకుపరి మితమైంది తప్పా అచరణలోమాత్రం శూన్యమన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రాజా వ్యతిరేక విదానాలపై ప్రత్యేక్షపోరాటాలకు సిద్ధం కావాలని అదేవిధంగా రాబోయేరోజుల్లో అవినీతి పార్టీలను తరిమి కొట్టాలన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంతూట్లు పొడుస్తూ నిదులన్నీ కూడా విచ్చలవిడిగా పథకాలకు ఖర్చుచేస్తూ వారి సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నాడనీ సిపిఐ జిల్లా కార్యదర్శి కె. రంగనాయుడు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్మికులు, పాల్గొన్నారు.

## మండల ఇంజనీరుగా చెంచయ్య



కోవెలకుంట్ల, జూన్ 6,ప్రభాతవార్త : కోవెలకుంట్ల మండల ఇంజనీరుగా చెంచయ్యను నియమించారు.గతంలో ఇక్కడ ఇంచార్జిగా పని చేస్తున్న ఖాన్‌కు సొంత శాఖను అప్పగించారు. అనంతపురము జిల్లాలోని రాయదుర్గంలో పని చేస్తున్న చెంచయ్యను కోవెలకుంట్ల మండల ఇంజనీరుగా బదలీ చేశారు దీనితో మంగలవారము ఇంచారి జ యంపిడిఓ అయిన రాదికను కలిసి ఎఈ రిపోర్టు చేశారు. మండల ఇంజనీరుగా రిపోర్టు చేసుకున్న అనంతరము యంయల్ఎ కాటసానిరామిరెడ్డి ఎఈ కలిసి కృతజ్ఞతలు చెప్పారు. అలాగే యంపిపి బీమిరెడ్డి రమాదేవి, బీమిరెడ్డి.ప్రతాపరెడ్డిని కూడా కలిశారు.

## బదిలీలకు దరఖాస్తు చేసుకున్న ప్రధానోపాధ్యాయులు వెబ్ అప్సన్లు సమర్పించాలి

కర్నూలు విద్య, జూన్ 6, ప్రభాతవార్త : జిల్లాలోని ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తు బదిలీలకు ధరఖాస్తు చేసుకున్న ప్రధానోపాధా య్యులు కమిషనరు, పాఠశాల విద్య, ఏపీ అమరావతి ఇచ్చిన బదిలీ షెడ్యూల్ ప్రకారం తమ బదిలీలకు సంబంధించిన వెబ్ అప్సన్స్ 06-06-2023లోగ సమర్పించాలి. బదిలీలకు ధరఖాస్తు చేసుకున్న ప్రధానోపాధ్యాయులు తమ వెబ్ అప్షన్లు ఈనెల 6లోగ తప్పనిసరిగా సమర్పించాలని డిఇఓ తెలియజేశారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ నందు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**- డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరెడ్డి**



బనగానపల్లె, జూన్6, ప్రభాతవార్త: విలేజ్ హెల్త్ క్లినిక్ నందు ఫ్యామిలీ డాక్టర్ పోగ్రామ్‌లో వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని డిపూ ్యటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ జ గ ్దీ శ ్వ ర ్ రె ్డ డి సూచించారు.మంగళవారం పట్టణంలోని స్థానిక పొదుపు భవనంలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వైద్య సిబ్బందికి నిర్వహించిన ఆశా డే మీటింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ పోగ్రామ్‌లో భాగంగా ప్రతి ఆశ,ఎంఎల్‌హెచ్‌పీ,ఏఎన్ఎంలు బీపీ,షుగర్ పేషెంట్లు,గర్భవతులు,బాలింతలను డాక్టర్‌కు చూపించి వైద్యసేవలు అందించాలని ఆయన కోరారు.అలాగే డాక్టర్ శివశంకరుడు,ఎంపిహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 5వ తేది నుండి 17వ తేది వరకు ఉధృత అతిసార నియంత్రణ పక్షత్సవాలు జరుగుతున్నాయని కావునా ప్రతి ఆశ కార్యకర్త ఇంటింటికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు 5 సంవత్సరాల పిల్లలందరికి పంచాలని వారు కోరారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లతోపాటు జింక్ ట్యాబ్లెట్లు కూడా పంచాలని వారు సూచించారు.అదే విధంగా ఏఎన్ఎంలు గృహాలను సందర్శించినప్పుడు డయేరియా మీద కమ్యూనిటీ అవేర్‌నెస్ చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సాహిల్‌బాబు,సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు,ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## సబ్సిడీ జీలుగ విత్తనాల పంపిణి



శిరివెళ్ల, జూన్ 6, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమం త్రి వైయస్ జగన్‌మోహా న్‌రెడ్డి రైతుల పక్షపాతిగా వ్యవహా రిస్తున్నారని కోటపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఉశేన్‌బీ గుర్రప్ప పేర్కొన్నారు. కోటపాడు గ్రామంలో రైతుభరోసా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అదేశాల మేరకు రైతులకు సబ్సిడిపై జీలుగ విత్తనాలు అందజేశారు. ఈసందర ్బంగా సర్పంచ్ ఉశేన్‌బి గుర్రప్ప మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే విత్తనాలు, ఎరువులు సంసిద్ధం చేయడమే కాకుండా భూసార పెంపుపై దృష్టిపెట్టినట్లు జీలుగలు అందుబాటులోకి తెచ్చి రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా వ్యవహారిస్తుందన్నారు. తద్వారా భూమిలో నత్రజని, భాస్వరం, పోటాషియం ఇతర పోషకవిలువలు పెంపొందించేందుకు వైసీపీ పార్టీ కృషిచేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు ఈకార్యక్రమంలో వైయస్ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు వంకదార సుబ్బ సత్యనారాయణ, ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం : ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి



కౌతాళం, జూన్06, ప్రభాతవార్త ; అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపి పూర్తిస్థాయిలో అరికడతామని ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోసిగి సీఐ ఎరిషావలి ఆదేశాల మేరకు కోసిగి మండలం కడిదొడ్డి గ్రామానికి చెందిన గోతులదొడ్డి బొజ్జయ్య అనే వ్యక్తి మంగళవారం అక్రమంగా కర్నాటక మద్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డాడని చెప్పారు. సదరు వ్యక్తి మద్యాన్ని కర్ణాటక రాష్ట్రం మాన్వి నుంచి కోసిగి, కౌతాళం మండలాల్లోని గ్రామాలకు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. సదరు వ్యక్తి వద్ద నుంచి 90 ఎం.ఎల్. పరిమాణం గల 10 బాక్సులు (మొత్తం 960 ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ కర్ణాటక టెట్రా ప్యాకెట్లు), మద్యం తరలించేందుకు ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను సీజ్ చేసి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. అక్రమ మద్యాన్ని పట్టుకునన ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి, సిబ్బంది హుసేని, వీరేష్, మధు, రామచంద్ర, మోహన్‌లను ఎమ్మిగనూనరు డీయస్పీ సీతారామయ్య అభినందించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే జైలుశిక్ష తప్పదన్నారు. అక్రమ కర్ణాటక మద్యం సరఫరాలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## అంగన్వాడీ చిన్నారులకు దుస్తుల పంపిణి



జూపాడుబంగ్లా, జూన్ 6,ప్రభాతవార్త: మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో మాజీ సర్పంచ్ నాగరత్నం,మరియు మ్మల 40వ వివాహా వార్షి కోత్సవం పురస్కారించుకొని రెండు అంగన్వాడీ కేంద్రాల లోని 52 మంది చిన్నారులకు ఉచితంగా యూనిఫారం (దుస్తులు) పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏ.శ్యామలమ్మ, ఐసిడియస్ సి.డి.పి.ఓ. కోటేశ్వరి, ఎ.సి.డి.పి.ఓ. మంగవల్లి, మాజీ వి.ఆర్.ఓ. ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ వెంటకరమణారెడ్డి, గ్రామ పెద్దలు కట్టా పరమేశ్వర్‌రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి సామేలు, అంగన్వాడీ కార్యకర్తలు అనసూయమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

## మున్సిపల్ ఏఓగా శ్రీలత



నందికొట్కూరు,జూన్ 6,ప్రభాతవార్త: పట్టణ మున్సిపల్ కార్యాలయం జూనియర్ అకౌంట్స్ఆఫీసర్‌గా శ్రీలత మంగళవారం భాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా గతంలో ఏఓగా ఉన్న సుచరిత నంద్యాలకు బదిలి కావడంతో ఆమె స్థానంలో గూడూరు నగర పంచాయితీలో విధులు నిర్వహిస్తున్న ఆమె ఇక్కడికి బదిలిపై వచ్చారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఎస్ఐ సురేష్‌ను కలిసిన సర్పంచ్



శిరివెళ్ల, జూన్ 6, ప్రభాతవార్త : కుల మత రాజకీయ పార్టీలకతీతంగా విధులు నిర్వహించాలని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ వద్దని వెంకటాపురం గ్రామ సర్పంచ్ కందుల మల్లిశ్వరీ ప్రసాద్‌రెడ్డి సూచించారు. శిరివెళ్ళ పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సురేష్‌ను వెంకటాపురం గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి కందుల మల్లిశ్వరీ ప్రసాద్‌రెడ్డి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. విధి నిర్వహణలో బంధు ప్రీతి రాఘద్వేశ్యాలకు తావులేకండా శాంతి భద్రతల పరిరక్షణలో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా మండల వ్యాప్తంగా క్రైమ్‌రేటు తగ్గించేందుకు కృషిచేయాలని సర్పంచ్ కందుల మల్లిశ్వరీ ప్రసాద్‌రెడ్డి సూచించారు.

## హొళగుంద-ఆదోని రోడ్డుకు మరమత్తులు

హొళగుంద,జూన్ 6,ప్రభాతవార్తలి : హొళగుంద-ఆదోని రోడ్డుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మండల వైసిపి కన్వినర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,వైసిపి సీనియర్ నాయకులు కోగిలతోట శేషప్ప,సర్పంచ్ తనయుడు పంపాపతిలు మంగళవారం రహదారి మరమత్తులు చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రధాని రహదారి అయిన ఆదోని-హొళగుంద రోడ్డు సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అయితే కొన్ని రోజుల నుండి ఆర్టీసి బస్సులు కూడా నిలిపివేయడం జరిగిందన్నారు. మంత్రి జయరాం ఆదేశాల మేరకు తిరిగి రహదారి మరమత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించకపోతే యువకులు,నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు,మండల ప్రజలు పెద్దఎత్తున ధర్నాలు చేవడతామని అధికారులను హెచ్చరించారు. గత రెండేళ్ల నుండి కాంట్రాక్టరు కొంతపని చేపట్టి వదిలేశారని అయితే ఆర్అండ్‌బి అధికారితో ప్రజాప్రతినిధులు ఫోన్‌లో మాట్లాడగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. ఆర్అండ్‌బి అధికారులు కాంట్రాక్టర్‌ను రద్దు చేసి పనులు ప్రారంభమయ్యేలా చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. అలాగే గ్రామంలో ప్రతి చిన్న పని కోసం ఆసుపత్రి,మార్కెట్ తదితర పనుల నిమిత్తం మండల ప్రజలు ఆదోనికే వెళ్తారని వారు పేర్కొన్నారు. రహదారి పనులు చేపట్టకపోతే రోడ్డుపై ధర్నా నిర్వహిస్తామని మండల కన్వినర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,విద్యార్థి సంఘం నాయకులు,మండల ప్రజలు,విద్యార్థినీలు హెచ్చరించారు. రోడ్డు పనులు మద్యలో ఆగిపోయి ప్రజలు అవస్థలుఎదుర్కొంటున్నా ఏ ఒక్క నాయకుడు పట్టించుకోవడం లేదని ప్రత్యేకంగా గ్రామ ప్రజలు విన్నవించుకున్నా రోడ్డు పనుల కోసం ఎన్నిసార్లు పత్రికల్లో ప్రచురించినా ఫలితం లేకపోయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఆదోని-ధణాపురం రోడ్డు కోసం నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జేఏసి నిర్వహిస్తున్న సమావేశంలో ప్రతిఒక్కరు పాల్గొని జేఏసి సమావేశాన్ని విజయవంతం చేసి రోడ్డు సాధనకు ప్రతిఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలి



ఆస్పరి,జూన్ 6,ప్రభాతవార్త : పెంచిన భూముల రిజిస్ట్రేషన్ల చార్జీలను తక్షణమే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంతు,రైతు సంఘం మండల కార్యదర్శి రంగస్వామి,రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానా నిలుపుకోవడానికి భూములపై రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి ప్రజలపై భారాలు మోపడం మంచిది కాదన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు,పెట్రోల్,డీజిల్ తదితర వాటిపై ధరలు పెంచడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం వల్ల ప్రజలపై అధిక భారం పడిందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో భూములు కొనేస్థితిలో చిన్న,సన్నకారు రైతులు లేరన్నారు. కావున రిజిస్ట్రేషన్ ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండ ఎస్ఆర్ఓ కార్యాలయంలో వివిధ రిజిస్ట్రేషన్ చార్జీల వివరాలు, ధరల పట్టికలను అమర్చాలని,కార్యాలయానికి వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలనా న్నరు. అనంతరం రిజిస్ట్రేషన్ అధికారి జగదీష్ వర్మకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మధురెడ్డి,చిన్న ఈరన్న,పెద్ద బాలు,మరియప్ప, నారాయణ,భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ బీమా పథకము పంపిణీ



కోవెలకుంట్ల,జూన్ 6,ప్రభాతవార్త : పట్టణంలోని సంతపేటలో కుటుంబ యజమాని మెరూన్ అనారోగ్యముతో మృతి చెందడటము కుటుంబానికి అదుకోవడానికి తక్షణ సహాయం కింద రూ 10000నదును ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి అందించారు. మంగలవారము స్థానికి సచివాలయల సిబ్బందితో కలిసి జిసిఅర్ మెరూన్ వారసుకలు ఈనగదును అందించారు.

## జూపాడుబంగ్లాలో మలేరియా నివారణ మాసోత్సవం



జూపాడుబంగ్లా,జూన్ 6,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాన్ని నిర్వహించినట్లుగా వైద్యాధికారి డా.ఎం.గంగాధర్ తెలిపారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మలేరియా బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి, దోమలు కుట్టకుండ దోమతెరలు వాడాలి, నీటి గుంటలలో నీరు నిల్వ చేరకుండా చూడాలి అంటు నినాదాలు చేస్తు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.సభా, ఆరోగ్య పర్యవేక్షకులుఏ.రాముడు, ఎస్.విజయలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉజ్వల భవిషత్తు



కోవెలకుంట్ల,జూన్ 6,ప్రభాతవార్త : విద్యార్థి దశలో క్రమ శిక్షణతో కష్ట పడి చదివితే ఉజ్వల భవిషత్తు ఉంటుందని సంజామల యంఈఓ సక్రనాయక్, ముక్కమల్ల ప్రదానోపాధ్యాయులు పినాగరాజు, ఉపాధ్యాయురాలు నాగా శైలజ అన్నారు.తల్లిదండ్రి లేక పోయిన బాబాయ్ ఇంట్లో ఉంటు విద్యాను అభ్యసిస్తున్న మహేస్ అనే విద్యా ర్థి 8వ తరగతి పూర్తి చేసి నేషనల్ మెరిట కమ్ మీన్స్‌లో ప్రతిభ కనబమరచిన గోసల మహేష్‌ను మంగలవారము ప్రదానోపాద్యాయులు, ఉపాద్యాయురాలు, యంఈఓలు మంగల వారము అబినందించారు ఈసందర్బముగా యంఈఓ మాట్లాడుతూ క్రమిశిక్షణతో ఇష్ట పడి చదివితే ఎక్కడైన మనుగడ సాదిస్తారని చెప్పారు. ఇక్కడ మహేష్‌ను అర్థిక స్థోమత లేక పోయిన ప్రదానోపాద్యాయుడు నాగరాజు ప్రోత్సాహము ముందుకు సాగుతున్నాడని చెప్పారు. ముఖ్యంగా హెచ్‌యంను టీచరును అబినందించాలని చెప్పారు. అనంతరము నాగరాజు మాట్లాడుతూ ఈ మహేష్‌కు ఏటా రూ 2000రూపాయలు అందిస్తున్నామని చెప్పారు.అలాగే నేషనల్ మెరిట్ కమ్ మీన్స్ అందించే రూ 12000 ఇంటరు పూర్తి అయ్యేంతవరము వస్తుందని చెప్పారు. మిగతా వాటిని తాను ఉన్నానని చెప్పారు.

## 11వ తేదీన ఏపి మోడల్‌స్కూల్‌లో 6వతరగతి ప్రవేశపరీక్ష - ప్రిన్సిపాల్ సుజన



పగిడ్యాల, జూన్ 6, ప్రభాతవార్త : ఏపి మోడల్‌స్కూల్ పగిడ్యాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను 6వ తరతగతిలో ప్రవేశం కోసం ఈ నెల 11వతేదీన ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. మంగళవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరీక్షరాసేవిద్యార్థులకు హాల్‌టికెట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉన్నాయి కావున హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాలనీ ఏపి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన విద్యార్థులకు సూసించారు.

## ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డాక్టర్ తేజస్విని

**- మలేరియా నివారణ మాసోత్సవ ర్యాలీ**



గడివేముల, జూన్06, ప్రభాతవార్త ; మలేరియా నివారణ మాసోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని మంగళవారం నాడు స్థానిక పీహెచ్‌సీలో మండల వైద్యురాలు తేజస్విని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యురాలు తేజస్విని మాట్లాడుతూ మలేరియా సాధారణంగా ఆడ అనాఫిలస్ దోమ కుట్టడం వల్ల వస్తుందని, నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వాడిపడేసిన డబ్బాలు, తొట్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు అలాంటి వాటిలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగి మలేరియా జ్వరం వస్తుందని, ఎప్పటికప్పుడు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు. చలితో కూడిన జ్వరం, తలనొప్పి, వాంతులు, వికారం ఉన్నట్లయితే మలేరియా జ్వరంగా భావించి వెంటనే ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ మహేశ్వర్‌రెడ్డి, ఎంఎల్ హెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, వైద్యస్బింది, ఏఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సమాజంలో దళితులకు రక్షణ కరువు

**- మండలంలో వరుస సంఘటనలు - నిర్లక్ష్య ధోరణిలో పోలీసులు**

**- దళిత కాలనీలో పర్యటించిన జైభీమ్ ఎంఆర్‌పిఎస్ నాయకులు**



మంత్రాలయం,జూన్ 6,ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో దళితులకు రక్షణ కరువయ్యింది.స్వాతంత్ర్యం వచ్చి సుమారు 70 సంవత ్సరాలు పూర్తయినా కులాల అసమానతలు తొలగడం లేదు.ముఖ్యంగా గత కొన్ని రోజులుగా మండలంలో దళితులపై అగ్రకులాల దాడులు అధికమయ్యాయి.ఎక్కువగా మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో దళితులపై వరుస దాడులు కొనసాగుతున్నాయి.గత కొన్ని రోజుల క్రితం దళిత మహిళను గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అపహరించిన సంఘటన మరువక ముందే ఏరువాక పౌర్ణమి పర్వదినంలో గ్రామానికి చెందిన వాల్మీకులు దళితులపై దాడులు చేశారు.ఈ సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి.గ్రామంలో ఏరువాక పౌర ్ణమి పర్వదినం సందర్భంగా గ్రామంలో పరుగు పందాలు నిర్వహిస్తారు.ఈ పరుగు పందెంలో మేము కూడా పాల్గొంటామని దళితులు వాల్మీకులను కోరారు.అయితే వాల్మీకులు దళితులను కులం పేరుతో దూషిస్తూ మీరు మాత్రం పరుగు పందెంలో పాల్గొనడానికి వీలు లేదంటూ గ్రామానికి చెందిన శాంతిరాజు,యేసేబు అనే ఇద్దరు వ్యక్తులపై వాల్మీకులు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు.దళితులు మాధవరం పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వాల్మీకులపై కేసు నమోదు చేశారు.అయితే ముందుగా వాల్మీకులు వచ్చి ఫిర్యాదు చేశారని కావుల ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.ఈ సంఘటనలో పూర్తిగా పోలీసుల నిర్లక్ష్య ధోరణి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.గ్రామంలో ఇంత జరిగినా ఒక్కరిని కూడా స్టేషన్‌కు తీసుకురాకుండా ఉదాసీనంగా వ్యవహరించారు.దళితులపై వాల్మీకులు దాడులు చేశారన్న సమాచారం తెలుసుకున్న జైభీమ్ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మంగళవారం గ్రామంలోని ఎస్‌సి కాలనీలో పర్యటించారు.దాడులు జరగిన విధానాన్ని పరిశీలిం చారు.గ్రామంలో పరుగుపందెంలో పాల్గొంటామన్న దళితులపై దాడికి పాల్పడడం కుల దురహంకారానికి పరాకాష్ట అన్నారు.దళితులపై నేటికి అత్యాచారాలు,హత్యలు,కుల వివక్షత,అంటరానితనం,మానభంగాలు ఎక్కువగా వాల్మీకులే చేస్తున్నట్లు తెలిపారు.ఇటువంటి వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేరిస్తే దళితులను బ్రతకనివ్వరని పేర్కొన్నారు.దళితులపై జరుగుతున ్న దాడులపై డిజిపి,డిఐజికిఫిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాజు,కర్రెన్న,మాజీ ఎంపిటిసి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమావేశం



దేవనకొండ,జూన్ 6,ప్రభాతవార్త : మండలంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ ఏఎన్ఎంలు,ఎంఎల్‌హెచ్‌పిలు,ఆశాలు వారికి ఇచ్చిన లక్ష్యాలను కచ్చితంగా నెరవేర్చాలన్నారు. అలాగే రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. సబ్ యూనిట్ అధికారి సాయిబాబా మాట్లాడుతూ వర్షకాలం మొదలవుతున్న కారణంగా సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాగ్యలక్ష్మి,హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య,పిహెచ్‌సి సూపర్‌వైజర్స్,ఏఎన్ఎంలు,ఆశలు,ఎంఎల్‌హెచ్‌పి పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధి సోకకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి

పత్తికొండ,జూన్ 6,ప్రభాతవార్త : గ్రామాల్లోని ప్రజలు మలేరియా వ్యాధి సోకకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు అరుణ్,సుజాతలు అన్నారు. మంగళవారం పుచ్చకాయలమాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశాడే సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జూన్ మాసమంతా మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు జరుగుతాయన్నారు. గ్రామాల్లో మలేరియా రాకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆడ అనఫిలాస్ దోమలు కుట్టుట వలన మలేరియా వచ్చునని వెంటనే రక్త పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలన్నారు. నీరు నిల్వ లేకుండ చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. కొబ్బరి బొండాలు,టెంకాయచిప్పలు,టైర్లు,ప్లాస్టిక్ వస్తువులు నీరు నిల్వ లేకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రామకృష్ణ,సూపర్‌వైజర్లు వెంకటరామయ్య,లక్ష్మీదేవి,ఆరోగ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి జెండాను పీకేసిన దుండగులు

**:-పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు**



వి.తిమ్మాపురం(మంత్రాలయం), జూన్ 6,ప్రభాతవార్త:నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని వి.తిమ్మాపురం గ్రామంలో టిడిపి పార్టీ జెండాను గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి పీకేశారు.ఉదయం గమనించిన స్థానిక నాయకులు కేశన్న మంత్రాలయం పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.గుర్తు తెలియని వ్యక్తులు టిడిపి జెండాను పీకేశారంటూ సిఐ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన సిఐ నిందితులను గుర్తించి త్వరలోనే వారిని పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.

## సకాలంలో పనులు పూర్తి చెయ్యండి



కో త ్త ప ల్లి , జూ న్ 0 6 , ప్రభాతవార ్త : సకాలంలో పనులు పూర్తిచేయ్యాలని ఎంపీడీవో మేరీ అన్నారు. ఆమె మంగ ళవారం స్థానిక ఎంపీడీవో కార్యలయం లో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ల తో సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ బీమా నమోదు వాలంటీర్ ల ద్వారా సమయానికి పూర్తి చేయా లన్నారు.ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలాచూడాలన్నారు పథకాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అక్నాలెజ్మెంట్ ,ఈ కేవైసి త్వరగా పూర్తి చేయాలన్నారు.ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరువెయ్యా లన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు వందనం....అభివందనం...

## వాలింటర్లే రాష్ట్రానికి రథసారధులు : ఎమ్మెల్యే, ఎంపీ



**నంద్యాల క్రైం, జూన్ 6, ప్రభాతవార్త :** ప్రజలకు అనునిత్యం సేవలు అందించేందుకు వాలింటిర్లే సారధులు, వారధులని ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం సాధించేందుకు వాలింటర్ల కృషిని తరసాధ్యమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ప్రశంసించారు. లంచాలకు వివక్షత లేని వాలింటర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ప్రభుత్వ పథకానికి అర్హులైన లబ్దిదారులకు గడప వద్దకే అందిస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ టౌన్ హాల్ నందు నంద్యాల, గోస్పాడు మండలాల వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలు ఎమ్మెల్యే, ఎంపీ, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, ఎంపిపి శెట్టి ప్రభాకర్, గోస్పాడు ఎంపిపి అర్థర్ సైమన్‌ల చేతుల ఉత్తమ సేవా పురస్కారాల అవార్డులను అందజేశారు. ఈసందర ్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల వద్దకు పరిపాలన అందించేందుకు సచివాలయ వ్యవస్థ దా ్వరా సాధ్యమయిందన్నారు. ప్రజలకు మంచిచేయడం కోసం జగనన్న సైనికులుగా వాలంటీర్లు సూర్యోదయం కాకముందే లబ్దిదారుల గడపల వద్దకు వచ్చి ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థ రూపకర్త సిఎం జగన్ అన్నారు. దేశంలో ఇతర రా ష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా నిలుస్తు ప్రజాసేవ చేస్తున్న వాలంటీర్లు కేవలం సేవకులు కాదని స్వచ్ఛంద సైనికులు అన్నారు. వాలంటీర్లు ప్రభుత్వం చేస్తున్న మంచి పని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గత టిడిపి ప్రభుత ్వంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టు తిరగాల్సి ఉండేదని నేడు జగనన్న ప్రభుత్వంలో నేరుగా ఇంటివద్దకే చేరుస్తున్నారన్నారు. కులమత పార్టీలకు వర్గాలకు అతీతంగా అందిస్తున్నామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను చంద్రబాబు కాపీ కోడుతున్నారని ఏద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతివాగ్దానాన్ని తూచతప్పకుండా నేరవేర్చాని తెలిపారు. కరోనా కష్టకాలంలో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రజల వద్దకు చేర్చిన ఘనత జగన్‌దే అన్నారు. టిడిపి చేసిన అప్పుల భారాన్ని తీరుస్తు రాష్ట్రాన్ని అబివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. గోస్పాడు మండలంలో ముగ్గురు వాలంటీర్లకు సేవా వజ్ర, ఐదు మందికి సేవా రత్న, నంద్యాల మండలంలో ఐదు మందికి సేవా రత్న, గోస్పాడులో 185 మంది సేవా మిత్ర, నంద్యాలమండలంలో 215 మంది సేవా మిత్ర అవార్డుల ప్రొత్సాహాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్‌యర్డు చైర్మన్ సిద్దం శివరాం, విజయశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ సుగుణశ్రీ, పోలూరు సొసైటి ప్రసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు జగన్ లక్ష్యం



**నంద్యాల క్రైం, జూన్ 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అందించడమే జగనన్న లక్ష్యంగా ఎన్నుకున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. ప్రజా సంక్షేమమే తన సంక్షేమంగా భావిస్తు పాలన చేస్తున్నారని తెలిపారు. మంగళవారం నడిగడ్డలో గడప గడప మనప్రభుత్వం 111వ రోజుకు చేరుకుంది ఆ వార్డు ఇంచార్జ్ దండే సుధాకర్, కో-అప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రమణ్యం, మాజీ కౌన్సిలరు దండే బొజ్జయ్య అధ్వర్యంలో గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కరపత్రాలను లబ్దిదారులకు అందించారు. నంద్యాలలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, కుందూ బ్రిడ్జి, అర్బన్ హెల్త్ సెంటర్‌లు, పార్కులు, తాగునీటి సమస్యల పరిష్కారం చేశామన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు సక్సెస్‌ఫుల్ చేశామని ఆ ధైర్యంతోనే ఈనాడు గడప గడపకు వెళ్తున్నామన్నారు. నియోజకవర్గంలో వైసీపీ పాలన పట్ల ప్రజలు నూటికి నూరుశాతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో మరింత మెరుగైన పాలన అందించి పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, అసిస్టెంటు కమిషనరు వెంకటదాసు, రాష్ట్ర అప్కోడైరెక్టరు సుబ్బరాయుడు, మార్కెట్‌యార్డు మాజీ చైర మ్‌న్ సిద్దం శివరాం, కౌన్సిలరు కలాం బాష, అమీర్, గన్ని, బాగ్స్ షెక్షా వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## 'విద్యుత్ షాక్ తగిలి గని కార్మికుడు మృతి ..'



**బెలుం(కొలిమిగుండ్ల), జూన్ 6, ప్రభాతవార్త :** పొట్ట కూటి కోసం కూలీ పని చేసుకొని జీవించే గని కార్మికుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన విషాదకర సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ప్రతాప్(22) అనే గని కార్మిక యువకుడు కూళీ పని కోసం నాపరాతి గనుల్లోకి వెళ్లాడు. నాపరాళ్ల కోసే యంత్రంతో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కుటుంబంలో యువకుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు తీవ్ర శోకసంద్రంలో మునిగి పోయారు. గని కార్మికుడి విద్యుత్ షాక్ మృతి ఇతర కార్మికులను సైతం కలవారానికి గురిచేసింది.

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే శిల్పా

**వెలుగోడు, జూన్ 6, ప్రభాతవార్త:** కర్రానటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లాలో దర్గాకు వెళ్ళిన వెలుగోడు, బండి ఆత్మకూరుకు చెందిన వారు రోడ్డు ప్రమాదంలో అయిదుగురు మృతి చెందడం మరి కొంత మంది తీవ్రగాయాలకు గురి కావడంపై శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తీవ్ర ధిగ్‌భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. మృతదేహాలను స్వగ్రామాలకు తరలించేందుకు అన్ని ఖర్చులు నేనే భరిస్తానని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అంధించేందుకు చర్యలు తీసుకుంటానని ఫోన్ ద్వారా స్తానిక నాయకులను అప్రమత్తం చేశారు.

## మెప్మా పిడిగా వెంకటదాస్

**- మున్సిపల్ అసిస్టెంటు కమిషనరుకు పదోన్నతి**



**నంద్యాల విద్య, జూన్ 6, ప్రభా తవార్త :** నంద్యాల మున్సిపాలిటి కార్యాలయంలో అసిస్టెంటు కమిషనరుగా పనిచ స్తున్న వెంక టదాసుకు మెప్మా పిడిగా పదో న్నతి కల్పిస్తు రాష్ట్ర ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు మెప్మా ప్రాజెక్టు డైరెక్టరుగా పదోన్నతితో నియామకం పొందడం బాధ్యతతో కూడుకున్న పదవి అని వెంక టదాసు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో అందరికి తలలో నాలుకగా మెలిగారు. అవినీతిని సహి ంచకుండా ముక్కుసూటిగా వ్యవహారించే వ్యక్తిగా పేరొం దారు. పట్టణంలోని ప్రజలు, ఉద్యోగులు సమస్య ఉందం టే వెంకటదాసు దగ్గరకు వెళ్లెవారు. నంద్యాల ఎమ్మెల్యే శిలా రవిచంద్రకిశోర్‌రెడ్డి గడప గడపకు మన కార్యక్ర మాన్ని కౌన్సిలర్లుకు, మీడియా ప్రతినిధులకు, అధికారుల కు తెలిపేవిషయంలో ముందుండి అందరికి సమాచారం అందించేవారు. మున్సిపల్ కార్యాలయంలో గత అరు నెలలుగా అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయి. వాట న్నింటిని అసిస్టెంటు కమిషనరు ఎదుర్కొన్నారు. ఏమైన ప్పటికి నంద్యాలలోనే మెప్మా ప్రాజెక్టు డైరెక్టరుగా త్వరలో బాధ్యతలు చేపట్టనున్నట్లు వెంకటదాసు ప్రభాతవార్తకు తెలిపారు.

## అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

**సిబెళగల్, జూన్6, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిదిలోని కృష్ణదొడ్డి గ్రామానికి చెందిన వెంకట్(27)అనే యువకుడు అనుమానస్పద స్థితితో మృతి చెందాడు. కృష్ణదొడ్డి గ్రామానికి చెందిన వెంకటేష్, సావిత్ర దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గ్రామ సమీపంలోని కొండ ప్రాంత అంచున వెంకట్ మృతదేహం కనిపించడంతో గ్రామస్తులు తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వెంకట్ మృతదేహాన్ని పరిశీలించారు. వెంకట్ ముఖం పై రాయితో కొట్టిన గాయాలు, చేతుల పై యాసిడ్ పోసి ఉండడంతో అనుమానస్పదస్థితిలో మృతి చెందినట్లు తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వెంకటేష్, సావిత్రి దంపతుల చిన్న కుమారుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. అనంతరం వెంకట్ భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్ఐ పీరయ్య కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తాండను ఆకస్మికంగా తనికీ చేసిన కలెక్టరు

**- రాంభూపాల్‌రెడ్డి తాండ ఏళ్ల నాటి సమస్యలకు మోక్షం**





**నంద్యాల, జూన్ 6, ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లా కలెక్టరు మనజీర జిలాని రాంభూపాల్‌రెడ్డి తాండను ఆకస్మికంగా తనికీ చేయడము అ తాండలో ఏళ్ల తరబడి తిష్ట వేసిన సమస్యలన్నింటికి మోక్షం లబించింది. వివరాలోకి వెల్లితే మంగలవారము నంద్యాల జిల్లా కలెక్టరు మనజీర జిలాని పాణ్యం మండలంలోని రాంభూపాల్‌రెడ్డి తాండను అకస్మికంగా తనికీ చేట్టారు. అక్కడ అయన తాగు నీటి కోసం ఏర్పాట్లు చేసిన ఇంటింటికి ఏర్పాటు చేసిన కుళాయిలను పరిశీలించారు, ఏకంగా అ నీటిని తాగి చెక్ చేశారు. జలజీవన్ మిషన్ కింద రూ 25లక్షలు మంజూరై పూర్తి అయిన ఇంటింటికి ఏర్పాటు చేసిన నీటి కుళాయిల పనితీరును అయన తనికీ చేశారు. అలాగే ఓహెచ్ఆర్ ట్యాంకు కూడా కలెక్ ్టరు తనికీ చేశారు. ఈసందర్భము కలెక్టరు అక్కడి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమము చేపట్టారు దీనితో తాండలో వారు ఎదర్కోంటున సమస్యలను కలెక్టరు దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా డ్రైనేజి వ్యవస్థ, తాగునీటి సరఫరా, రోడ్డు చదును అలాగే విద్యుత ట్రాన్సుఫార్మర్ ఇంటి అవరణములో ఉందని దానిని వేరే ప్రాంతానికి మార్చాలని కలెక్టరుకు విన్నవించారు. దీనికి స్పందించిన కలెక్టరు వెంటనే రోడ్డుకు ఇరువైపు గ్రావెల్ మట్టితో రోడ్డుకు సమాంతరముగా చదును చేయాలని అదేశాలు జారీ చేశారు. మురికి కాలువలను శుబ్రపరచి డ్రైనేజి వ్యవస్థను మెరుగు పరచడముతో పాటు మంచినీటి సరఫరా అంతరాయముఏ లేకుండా చూడాలని యంపిడిఓకు అదేశాలు జారీ చేశారు. అలాగే విద్యుత్ ట్రాన్సుఫర్మర్‌ను మార్పుకు చర్యలు చేపట్టాలని కలెక్టరు సూచించారు. అనంతరము 40లీటర్ల సామర్థ్యము గల ఓహెచ్ఆర్ ట్యాంకును పరిశీలించి శుబ్రపరచిన తేది రాయాలని సూచించారు. మంచినీటి కుళాయిలు ఏర్పాట్లు చేసిన పైపులైను నాణ్యతను కలెక్టరు పరిశీలించి సంతృప్తి వ్యక్తము చేశారు. మొత్తం మీద జిల్లా కలెక్టరు తనికీతో రాంభూపాల్‌రెడ్డి తాండ తల రాత మారింది. కలెక్టరు వెంట అర్‌డబ్ల్యుస్ సూపడెంట్ ఇంజనీరుమనోహరు, డిఈఈ మదుసూదన్‌చ ఎఈ మదుశేఖరుయంపిడిఓ తదితరులు ఉన్నారు.

## హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించండి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన**



**కర్నూలు, జూన్6, ప్రభాతవార్త :** కిషోర బాలికల అందరికీ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కిషోర బాలికల అందరికీ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలని వైద్య అధికారులను ఆదేశించారు. పాఠశాలలో చదువుతున్న 10 నుండి 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న అమ్మాయిలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారని అందులో 65 శాతం మంది రక్తహీనతతో ఉన్నారని డిఎమ్ హెచ్ఓ కలెక్టర్ కి వివరించారు. రక్తహీనతతో ఉన్న వారికి సప్లిమెంటేషన్ ఫుడ్ ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం జిల్లాలో మరింత పకడ్బందీగా అమలు కావాలని గర్భవతులకు, బాలింతలకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు, అధిక రక్తపోటు ఉన్న వారికి వైద్యం అందిస్తూ వారిని ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రిలో చేరి డిశ్చార్జ్ అయిన పేషంట్స్ నుండి ఎఎన్ఎమ్ లు ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ తీసుకోవడంలో రేపటిలోపు 100 శాతం పురోగతి సాధించాలని డిఎమ్ అండ్ హెచ్ఓ ని అదేశించారు. సమావేశంలో డిఎంహెచ్వో డా.రామగిడ్డ య్య, డిప్యూటీ ఆఓఖీఊవీ డాక్టర్ సత్యవతి , అడిషనల్ ఆఓఖీఊవీ డాక్టర్ భాస్కర్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రఘు, ప్రభుత్వాసుపత్రి డాక్టర్ శ్రీనివాసులు, డిఐఓ ప్రవీణ్ కుమార్, ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ఆఫీసర్ డాక్టర్ బాలమురళి, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ శైలజ కుమార్, డెమో శ్రీనివాసులు శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహితుడుపై ఫోక్సో కేసు నమోదు



**ఆదోని రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామానికి చెందిన వివాహితుడు బోయ వీరేష్‌పై పెద్దతుంబళం పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో కేసు నమోదైందని డిఎస్పీ శివ నారాయణ స్వామి తెలిపారు. మంగళవారం పెద్దతుంబళం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదరు వ్యక్తికి అదే గ్రామానికి చెందిన ఓ యువతితో మూడేళ్ల క్రితం వివాహమైందని కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషించే వీరేష్ ఇంటిపక్కనే ఉన్న ఓ మైనర్ బాలికపై కన్నేశాడన్నారు. ఇందులో భాగంగానే ఆ మైనర్ బాలికతో శారీరక సంబంధం పెట్టుకుని గత నెల 30న బాలికకు మాయమాటలు చెప్పి ఓ కారులో సమీప బంధువులు తలారి ఈరన్న, గ్యాంగ్ లక్ష్మణ్‌లతో కలిసి బాలికను కారులో కర్ణాటకకు తీసుకెళ్లారన్నారు. మైనర్ బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పెద్దతుంబళం పోలీసులు కేసు నమోదు చేశారని కేసు విచారణలో భాగంగా ఈ నెల 2న నింధితులతో పాటు బాలికను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాలికను చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పచెప్పామన్నారు. అయితే బాలిక కోరిక మేరకు ఆ బాలికను తల్లిదండ్రుల వద్దకు పోలీసులు చేర్చినట్లు తెలిపారు. బాలిక కిడ్నాప్ కేసులో ఆ బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నింధితునితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన కారు డ్రైవర్‌పైన కూడా విచారణ చేపట్టామన్నారు. ఈ సమావేశంలో తాలుక సిఐ మహేశ్వర్‌రెడ్డి, పెద్దతుంబళం ఎస్ఐ రమేష్‌బాబులు పాల్గొన్నారు.

## కర్ణాటక ప్రభుత్వ పథకాలను చంద్రబాబు కాపీ కొట్టడం హాస్యాస్పదం

**- ఆదోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్**




**ఆదోనిలీగల్, జూన్06, ప్రభాతవార్త ;** కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏపీ ప్రతిపక్ష నాయకుడు ఎంతో అనుభవం ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు కాపీ కొట్టడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఆదోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పుడున్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి చాలా ఘోరాతి ఘోరంగా ఉందన్నారు. ఇంకా ఎన్నికలు ఒక సంవత్సరం సమయం ఉండగా ఇలా ముందే ఉచిత హామీలు ఇవ్వడం, ఇవి అమలు అయ్యేది కూడా అసాధ్యమన్నారు. ఇలా ఉచిత హామీలు ఇస్తే మన ఆంధ్రప్రదేశ్ ఒక శ్రీలంకలాగా తయారవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు విభజన చట్టంలో ఉన్న హామీలు ప్రత్యేక హోదా అంశాల గురించి చంద్రబాబునాయుడు గానీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గానీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని అడగడం లేదన్నారు. 2014లో ఇదే చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్ర మొత్తం పాదయాత్ర ద్వారా ప్రత్యేకహోదా తెస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. 2019 ఎన్నికల్లో ఇప్పుడున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా తెస్తాను అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ముగిసిన అధ్యయమని తెలియజేశారన్నారు. ఇలా ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఆంధ్రప్రదేశ్ ప్రజలు మోసపోతున్నారన్నారు. 2024లో ప్రజలు ఆలోచించి కేంద్రంలో గానీ, రాష్ట్రంలో గానీ కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా పోలవరం ప్రాజెక్టు రాయలసీమకు బుందేల్ఖండ్ తరహా ప్యాకేజీ ఇలా ఎన్నో హామీలను సాధిద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా మైనార్టీ చైర్మన్ ఎండి నూర్, యూత్ కాంగ్రెస్ నాయకులు తాయన్న పాల్గొన్నారు.

## ఉత్తిత్తి గ్రామసభ...ఊరంతా సమస్యలే...

**◆ సమస్యల వలంలో మాచాపురం... ◆ చేసేది గోరంత...చూపించేది కొండంత ◆ నామమాత్రంగా రెవిన్యూ, మండల పరిషత్**




**నందవరం, జూన్ 6, ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారంలో వేగవంతమైన నాణ్యమైన సేవలను అందించడం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగానే ప్రతి గ్రామంలో నెలకోకసారి మండల ఉన్నతాధికారులు ప్రజల్లోకి వెళ్లి గ్రామ సభలో ప్రజా సమస్యలు తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టరు అదేశాలు జారీచేశారు. జిల్లా ఉన్నతాధికారుల అదేశాలు బేఖాతరు చేస్తు మండల అధికారులు గ్రామాల్లో ఊరంతా సమస్యలు ఉన్నా ఉత్తిత్తి గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో మండల రెవిన్యూ అధికారి నిత్యానందరాజు, గ్రామ విస్తరణాధికారి ఈశ్వరయ్య, మండల రెవిన్యూ రీసర్వే డిప్యూటి తహాశీల్దార్ అమీనా బేగం, గ్రామ పంచాయితీ కార్యదర్శి జయరాంల అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆ గ్రామంలో జగనన్న రీ సర్వే జరిగినప్పటి నుండి గ్రామాల్లో రైతుల మధ్య సమస్యలు ఎదురయ్యే తమ సమస్యలు పరిష్కారం కాక బిక్కు బిక్కుమంటూ అధికారుల చుట్టు తిరుగుతూ అర్థం కాక ప్రజలు నోరెళ్ళపెట్టారు. ఇంకా కొంత మంది అధికారులు ఆ గ్రామంలో సమస్యలేమి కొండంత ఉంటే చేసేది అని ప్రజలు గుస గుస లాడుతున్నారు. ఇలా తమ అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంటూ తిరగడం ప్రజల్లో ఒక వింత విశేషంగా మారింది. మండల రెవిన్యూ పంచాయితీ, మండల ఉన్నతాధికారులు మాత్రం గ్రామ సభలకు చుట్టపుచూపుగా వెళ్తున్నారని ప్రజల్లో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు చిన్న కష్టం వచ్చినా ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**పత్తికొండ, జూన్ 6, ప్రభాతవార్త :** రైతులకు చిన్న కష్టం వచ్చినా ప్రభుత్వం కచ్చితంగా స్పందించి ఆదుకుంటుందని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం పత్తికొండ నియోజకవర్గ పరిధిలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన నలుగురు రైతు కుటుంబాలకు రూ. 28లక్షల చెక్కును ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వమని రైతుల కోసం మన ముఖ్యమంత్రి జగనన్న రైతుభరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్ అన్నారు. కావున రైతులు క్షణికావేశానికి గురై కుటుంబాలను దూరం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం దేవనకొండకు చెందిన శేషిరెడ్డి, తుగ్గలి మండలం బొందిమడుగులకు చెందిన వడ్డే ఆంజనేయులు, వెల్దుర్తి మండలం చెరుకులపాడుకు చెందిన నేసే బాలస్వామి, క్రిష్ణగిరి మండలం క్రిష్ణగిరికి చెందిన పురుషోత్తంరెడ్డి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 7లక్షలు వైఎస్సార్ భరోసా చెక్కులను ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అధికారులతో కలిసి అందచేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఆలస్యంగా స్పంధించిన పర్యాటకశాఖ అధికారులు - వార్తకు స్పందన

**కొత్తపల్లి, జూన్ 6, ప్రభాతవార్త:** అభివృద్ధికి నోచుకోని సంగమేశ్వర పర్యాటక కేంద్రం అని జనవరి 25న వార్త దినపత్రికలో వెలువడిన శీర్షికకు ఎట్టకేలకు ఆలస్యంగానైన పర్యాటక శాఖ అధికారులు స్పంధించి అబివృద్ధి పనులకు టెండర్లు ప్రకటించారు. ప్రముఖ అధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన సంగమేశ్వరంలో పర్యాటకులకు వసతులు కల్పించేందుకు సంగమేశ్వర వద్ద గల పర్యాటకశాఖ వారి రెస్టారెంట్‌ను ప్రైవేటు వ్యక్తులు లేదా సంస్థలకు వార్షిక అద్దెపై కేటాయించుటకు నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బహిరంగ వేలం వేయుటకు అధికారులు ప్రకటన చేశారు. ఈ నిర్మాణం ప్రస్తుతం ఉన్నది ఉన్నట్లుగా లీజుదారులకు అప్పగించడం జరుగుతుంది. లీజుకు తీసుకున్న వారు నిర్మాణమును అభివద్ధి పరిచి పర్యాటకులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేసి నిర్వహించుకోవాలసి వుంటుంది. బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు రూ. 2 వేలు చెల్లించి వేలంలో పాల్గొన వచ్చునని వారు తెలిపారు. ఈ నెల 15న కలెక్టర్ కార్యాలయం మొదటి అంతస్తులోని జిల్లా పర్యాటక శాఖ కార్యాలయంలో వేలం నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు.

## వార్త 27వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన మీనాక్షినాయుడు



**ఆదోని, జూన్ 6, ప్రభాతవార్త :** వార్త 27వ వార్షికోత్సవ సంచికను వార్త ఆర్‌సి ఇంచార్జ్ రమేష్‌రెడ్డి బల్లారపు ఆద్వర్యంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్ ్జ మీనాక్షినాయుడు ఆయన స్వగృహం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ మాన్యుల నుండి సామాన్యుల వరకు సమగ్ర సమాచారం చేరవేస్తూ ప్రజల హక్కులను, ప్రభుత్వాల భాద్యతలను సునిశితంగా వివరిస్తూ ప్రజల పక్షాన అక్షర ఆయుధమై నిక్కచ్చిగా నిర్భయంగా సరికొత్త సంచలన కథనాలతో పాఠకులు, ప్రజల మన్ననలు పొందుతూ 27వ వసంతంలోకి అడుగుపెట్టిన వార్త పత్రికకు, పాత్రికేయులకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ని పత్రికలు ఉన్నా వార్త పత్రిక ప్రజలలో చెరగని, తరగని ముద్ర వేసుకుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



**బనగానపల్లె, జూన్6, ప్రభాతవార్త:** పట్టణంలోని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో అవుకు మండలం మ ర్రికుంటతండా గ్రామం నుండి తెలుగుదేశం పార్టీకి చెందిన పది కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం మర్రికుంటతండా గ్రామానికి చెందిన తొలిచా నాయక్, మద్దిలేటినాయక్, మంగు నాయక్, రాజునాయక్, మధు నాయక్, బాలు నాయక్, గోవిందు నాయక్, నాగు నాయక్‌లకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి మరియు రాష్ట్ర వ్యాప్తంగా కులాలకు, మతాలకు అతీతంగా అరు ్హలైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతుండడంతో వాటికి ఆకర్షితులై మంగళవారం టీడీపీని వీడి వైసీపీలో పది కుటుంబాలు చేరాయని ఆయన తెలియజేశారు. వైఎస్సార్‌సీపీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్న వారికి తమ వైఎస్సార్‌సీపీ కుటుంబంలో సముచిత స్థానం ఉంటుందని ఎప్పుడు తన అండదండలు ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మర్రికుంటతండా గ్రామ వైసీపీ నాయకులు చంద్ర నాయక్, లక్ష్మనాయక్, రాముడు, రామాంజనేయులు, రాముడు నాయక్, కంబగిరి రాముడు, నాయక్‌లు పాల్గొన్నారు.

## వృద్ధాప్య తల్లిదండ్రులను సముచితంగా గుర్తించి గౌరవం ఇవ్వాలి



**కర్నూలు న్యూసిటి, జూన్ 6, ప్రభాతవార్త :** వృద్ధాప ్య తల్లిదండ్రులను సముచితంగా గుర్తించి గౌరవం ఇవ్వాలని ప్రముఖ వైద్యులు శంకర్ శర్మ పేర్కొన్నారు. ప్రపంచీకరణ నూతన ఆర్థిక సామాజిక అంశాలు ఉమ్మడి కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయని వృద్ధాప్య తల్లిదండ్రుల సంక్షేమాన్ని తమ బాధ్యతగా భావించి సముచితంగా గుర్తించి గౌరవం ఇవాల్సిన బాధ్యత నేటి యువతరంపై ఉందని గ్యాస్ట్రో ఏంట్రాలజిస్టు ప్రముఖ వైద్యులు శంకర్ శర్మ కోరారు. మంగళవారం కర్నూలు నగరం బి క్యాంపులో మన వృద్ధుల ఆశ్రమం నందు నిత్యావసర సరుకులను ఆయన అందజేశారు. ఈసందర ్భంగా గ్యాస్రో ్టఎంట్రరాలజిస్టు ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ నేటి అధునిక నాగరికత వృద్ధుల పట్ల విభిన్న రేఖ తీసిందని అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలను రూపొందించి వయో వృద్ధుల పోషణ చట్టంను తీసుకువచ్చిందన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు వచ్చే సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మన దేశ నాగరికత మార్పు చెందడం వల్ల ఉమ్మడి కుటుంబంలో విభేదాలు రావడం వల్ల చిన్నభిన్నం కావడానికి దారితీస్తుందన్నారు. తల్లిదండ్రులకు వృద్ధాప్యం శాపంగా మారకుండా చూడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు.